

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం 29-1-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


## వైకాపా బాటలోనే..'బంగ్లా పాలన'..!

### ఆందోళనలో తెలుగు తమ్ముళ్లు



**విజయనగరం బ్యూరో, జనవరి 28, మేజర్‌న్యూస్**

నిన్న మొన్నటి వరకు విజయనగరం నియోజకవర్గంలో రాజకీయ ఏకచత్రాధిపత్యమే కొనసాగింది. వైకాపా పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి కొనుసన్నల్లోనే నియోజకవర్గ పాలన కొనసాగింద నేది జగమెరిగిన సత్యం. నియోజకవర్గ పరిధిలో కాగితం కథ లాలన్నా కూడా అప్పటి ఎమ్మెల్యే ఇంటి నుంచి ఆదేశాలు జారీ కావాల్సిందే. ఆఖరికి కొత్త కొళాయి కనెక్షన్ ఇవ్వాలన్నా కూడా దరఖాస్తు సదరు ఎమ్మెల్యే ఇంటి దగ్గరే దొరికేది. అంతేకాదు ఏ దరఖాస్తు వచ్చిన నియోజక పరిధిలో ఏ పని జరగాలన్న మాజీ ఎమ్మెల్యే ఇంటి నుంచే కార్యకలాపాలు కొనసాగేవి. అధికారులు ఉద్యోగులు అక్కడికే వెళ్లి క్యూ కట్టేవారు. చివరికి వైకాపా కొంప ను అదే కూల్చింది మాజీ ఎమ్మెల్యే 60 వేల కోట్ల ఆదిత్యతో ఓడిపోయే పరిస్థితిని కల్పించింది. ప్రస్తుతం అటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. విజయనగరం ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతి రాజు కుమార్తె అదితిగజపతి రాజు ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించారు. కానీ విజయనగరం నియోజకవర్గ పరిధిలో పాత వాసనలు పోలేదు. అంతేకాదు ఒకప్పటి రీతిలోనే ఇప్పుడు కూడా పాలన కొనసాగుతోందని బంగా ్లలో గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వం మారిన కూట మి అభ్యర్థి అధికారంలోకి వచ్చిన పాలన తీరు మారక పోవడం గమనార్హం. ఇప్పుడు కూడా పాలన అంతా బంగ్లా కొనుసన్నల్లోనే జరుగుతోందనేది బహిరంగ రహస్యం. ఏ పని జరగాలన్న ఈ ఫైలు కదలాలన్నా బంగ్లా నుంచి ఫోన్ కాల్ వెళ్లాల్సిందే అన్నది ప్రస్తుతం పరిస్థితికి అద్దం పడుతోంది. కూటమి ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అలాగే ఆమెకు ముఖ్య అనుచరుడైన ఒక వ్యక్తి కనుసన్నల్లోనే పాలన సాగుతోందని బంగ్లా కోడై కూస్తోంది. నియోజకవర్గ పరిధిలో ఏ పని జరగాలన్న బంగ్లా నుంచి ఆ వ్యక్తి ఫోను చేయాల్సిందే. మహాప్రభో అంటే మరో రెండు తగిలించండి అన్న చందంగా ప్రజల పరిస్థితి తయారయింది. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకే ప్రజలు అనూహ్య రీతిలో తీర్పునిచ్చారు. గత పాలకుల నిరంకుశ ధోరణికి చరమ గీతం పాడారు. హమ్మయ్య కొత్త ఎమ్మెల్యే వచ్చారు పరిస్థితులు మారతాయని అనుకుంటే పాత పద్ధతిలోనే పాలనను ఏకచంద్రాధిపత్యంగా కొనసాగించే ధోరణి కనిపించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నియోజకవర్గ పరిధిలో ఏ చిన్న పనికైనా ఇప్పుడు బంగ్లా చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సి వస్తోందంటూ జనం వాపోతున్నారు. ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడినట్లు అయింది. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అలాగని ప్రస్తుత పరిస్థితిని జీర్ణించుకోలేక మింగలేక కక్కలేక అన్న రీతిలో జనం కాలం వెళ్లదీస్తున్నారు. గత పాలకుల ఈ ధోరణికి మిగతా 2లో

## అధికార ప్రతిపక్ష పార్టీ నేతల కుమ్మక్కు..

# మధురవాడలో భారీ భూ దోపిడీ..!

### రేవల్లపాలెం రోడ్డు సర్వే నెం. 214లో 1.29 సెంట్లు ప్రభుత్వ భూమి కబ్జా.... -రద్దయిన నకిలీ పట్టాలతో రేకులషెడ్లు నిర్మాణం.. సుమారు రూ.20 కోట్ల విలువైన భూమికి స్కెచ్.. -ప్రభుత్వ భుమిపై పట్టు వదలని ఆక్రమణ దారులు.. -రాజీ పడ్డ రేవల్ల పాలెం నాయకులు.. -భాగస్వామ్యమై.. చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..

**పి.ఎ.రావు**
**(సూర్య బ్యూరో-విశాఖపట్నం)**

రాచరిక పాలనలో రాజ్యాలు పంచుకున్నట్లు అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒక్కటై.. ప్రభుత్వ బంజరుభూమిని కబ్జా చేసేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీలు వేరైనా స్వార్ధ ప్రయోజనాలే లక్ష్యంగా భుజం భుజం కలిపి ఒకటయ్యారు. జాతీయ రహదారికి సమీపంలో పీఎం పాలెం పోలీస్ స్టేషన్ ప్రక్కన రేవలపాలెం రోడ్డులో దర్జాగా సాగుతున్న ఈ కబ్జాకు సూత్రధారులు ఎవరు? అసలు అక్కడ ఏం జరుగుతుంది అన్నదానిపై విశాలాంధ్ర క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఆక్రమణకు పక్కా ప్రణాళిక వేశారు. మధురవాడ సర్వే నంబర్ 214లో ఉన్న ఎకరా 29 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. ఈ స్థలంలో కొంత భాగం స్థానిక ప్రజల అవసరార్థం పార్కుకు కేటాయించారని, ఇంకొంత భాగం ఈడబ్ల్యూఎస్ సర్వే నంబర్ 73/99పై మంజూరైన పునరావాస కాలనీకి మాస్టర్ ప్లాన్ 60 అడుగుల రోడ్డుకు కేటాయించగా, మరి కొంత భాగం మిగిలి ఉందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఖాళీగా దర్శనమిస్తున్న ఈ స్థలంపై కన్నేసిన ఆక్రమణదారులు రహదారి సైతం లేకుండా నకిలీ పట్టాలతో ఆక్రమణకు ఒక వర్గం ప్రయత్నిస్తే , మరో వర్గం దానిని వ్యతిరేకించి ఆక్రమణ అడ్డుకొని మిగతా 2లో







## ప్లాస్టిక్ కవర్లలో భోజనాలు తినొద్దు..

### అలా తింటే కేన్సర్ బారిన పడుతున్నారు - పర్యావరణ పరిరక్షణ వర్క్ షాప్‌లో జడ్జి వెంకట శేషమ్మ




**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్**

విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు సహకరించాలని విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సివిల్ జడ్జి ఎం. వెంకట శేషమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ( డి.ఎల్. యస్.ఎ) సంయుక్తంగా జీవీఎంసీతో కలిసి సుస్థిర నీటి నిర్వహణ, ప్లాస్టిక్ మరియు ఘన వ్యర్థ పదార్థాలను నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం అనే అంశంపై వర్క్ షాప్ మరియు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంస్థలను ఉద్దేశించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మిగతా 2లో

## ఇద్దరు డీఆర్ఎంలు సంయుక్తంగా తనిఖీ

### రాయగడ-విజయనగరం రైల్వే లైన్‌లో విండో ట్రైలింగ్ పరిశీలన - ప్రయాణీకుల సదుపాయాలపై ప్రాధమిక దృష్టి - మౌళిక సదుపాయాల మెరుగుదలే లక్ష్యం



**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్ :**

వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ మనోజ్ కుమార్ సాహూ, రాయగడ డీఆర్ఎం అమితాబ్ సింఘాల్ బృందాలు మంగళవారం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. వాల్తేరు డివిజన్‌లో భాగంగా ఉండి ఇటీవల కాలంలోనే ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు అయిన రాయగడ సరిహద్దులపై ఇద్దరు డీఆర్ఎంలు పరిశీలించారు. మంగళవారం రైల్వే సీనియర్ అధికారులతో కలిసి రాయగడ-విజయనగరం సెక్షన్‌లో సమగ్ర తనిఖీని నిర్వహించారు. వివిధ ప్రయాణీకుల సౌకర్యాలపై ప్రాథమిక దృష్టితో రాయగడ స్టేషన్‌లో తనిఖీ ప్రారంభమైంది. ఈ తనిఖీలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సర్క్యులేటింగ్ ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, రిటైరింగ్ రూమ్‌లు, సిబ్బంది లాబీ, ఆర్ఆర్ఐ క్యాబిన్, రిలే రూమ్ మరియు స్టేషన్ భవనానికి మెరుగుదలలు వంటి కీలకమైన ప్రాంతాలను మిగతా 2లో

## సుందరీకరణ పనులు సత్వరమే పూర్తి చేయాలి

### రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా.. -శోభ యాత్ర అత్యంత వైభవంగా ఏర్పాటు : రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, జనవరి 28, మేజర్‌న్యూస్:**

శ్రీకాకుళం పట్టణం సుందరీకరణ పనులు సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో జరుగనున్న రథసప్తమి వేడుకల సందర్భంగా కొత్తరోడ్డు నుండి అరసవల్లి వరకు జరుగుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైడర్ లలో గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ముందుగానే విద్యుత్ ఫోల్స్, విద్యుత్ కనెక్షన్ వైర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డే అండ్ నైట్ వద్ద జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించారు. వచ్చే నెల 2వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 4.5 కిలో మీటర్ల వరకు శోభా యాత్ర నిర్వహిస్తామన్నారు. యాత్ర ముందు ఏ కార్యక్రమాలు ఏర్పాటు చేశారని కలెక్టర్ ను అడుగగా శకటాలు, కోలాటం, తప్పెటగుళ్లు, కర్రసాము, కొమ్ము డాన్స్, తదితరమైన కార్యక్రమాలు ఉంటాయని మంత్రికి కలెక్టర్ వివరించారు. అక్కడ నుండి చేరుకొని ఏడు రోడ్ల కూడలి వద్ద బ్యూటిఫికేషన్ గూర్చి చర్చించారు. మిల్లు జంక్షన్ వద్ద జరుగుతున్న బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. జంక్షన్ వద్ద షాపులు తీసి ప్రస్తుతం ఉన్న షాపుల స్థానంలో నంబర్లు వేసి పక్కా షాపులు నిర్మించి నంబర్లు వారీగా ఎవరివి వారికి షాపులను అప్పగించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు. మిల్లు జంక్షన్ వద్ద ఏర్పాటు చేస్తున్న డివైడర్ పనులను పరిశీలించి మద్యలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని మున్సిపల్ మిగతా 2లో

## అంబరాన్నంటిన శంబర సిరిమాను సంబరం

### భక్తజనంతో పరవశించిన శంబర గ్రామం -లక్షలాది మంది భక్తుల మధ్య ఊరేగిన సిరిమాను -రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి గుమ్మడి సంధ్యారాణి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ -కలెక్టర్, ఎడిషన్ ఎస్పీ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసిన సిరిమానోత్సవం



**మక్కువ, జనవరి 28, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్రల ఆరాధ్యదైవం.. శంబర శ్రీపోల మాంబ అమ్మవారి జాతరలో ప్రధాన ఘట్ట మైన సిరిమానోత్సవం మంగళవారం మధ్యాహ్నం శంబర గ్రామంలో అంబరాన్నంటింది. సినిమానోత్సవాన్ని పురస్కరించు కొని భక్తజనంతో శంబర గ్రామం కిక్కిరిసింది. ఎటు చూసినా జనం జనం ప్రభంజనమై, భక్తజనంతో శంబర కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు క్యూ లైన్లో నిల్చున్నారు. వనం గుడి.., చదురు గుడిలో అమ్మను దర్శించు కునేందుకు, తల్లి కరుణాకటాక్షాలు పొందేందుకు భక్తజనం పోటెత్తారు.

**చదురు గుడి నుండి అమ్మవారి ఘటాలు యాత్ర స్థలానికి..**

సిరిమానోత్సవం లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం నాలుగున్నర గంటల సమయంలో శ్రీ పోలమాంబ అమ్మవారి ఘటాలు ప్రత్యేక పూజలు అందుకుని, బంగారు పూతతో బాజాభజంత్రీలు మధ్య, డప్పు వాయిద్యాలతో నూతన వస్త్రాలపై నడుచుకుంటూ యాత్ర మిగతా 2లో



# మధురవాడలో భారీ భూ దోపిడీ..!



(మొదటి పేజీ తరువాయి)

అర్హులైన పేద ప్రజలకు ఆ స్థలంలో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కు స్పందన లో ఫిర్యాదు కూడా చేశారు. ప్రస్తుతం మధురవాడ సర్వే నం. 214లో సుమారు 20 కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రేకుల వెద్ద నిర్మాణాలతో ప్రభుత్వ భూమి ఆక్రమణ తాజా పరిస్థితికి అర్థం పడుతుంది. సుమారు 8 ఏళ్ల క్రితమే ఈ భూమి ఆక్రమణకు పథకం వేసినప్పటికీ రేపల్లపాలెం గ్రామస్తుల అంతర్గత విభేదాలతో ఫిర్యాదులు చేసుకోవడంతో, పలు పత్రికలు సైతం ఆక్రమణల పై వార్తలు ప్రచురించడంతో ఈ ఆక్రమణలకు తాత్కాలికంగా తెరపడింది. రూరల్ తాసిల్దార్ ప్రభుత్వ భూమి అంటూ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అప్పట్లోనే ఇక్కడ అనధికారికంగా నిర్మించ తలపెట్టిన పునాదులను తొలగించి, తప్పుడు పత్రాలతో పొందిన విద్యుత్తు కలెక్షన్లను తొలగించడం వంటి చర్యలను అప్పటి రెవెన్యూ యంత్రాంగం చేపట్టడం విశేషం. తాజాగా మళ్లీ జోరుగా ఈ భూమిలో రేకుల షెడ్ల నిర్మాణం చకచక జరగడంతో, రెవెన్యూ అధికారులు జీవీఎంసీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ బంజరు భూమి ఆక్రమణపై రేపల్లపాలెం గ్రామ అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు రాజీ పడి డీల్ కుదుర్చుకున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. 2017 సంవత్సరం నుంచి ప్రయత్నించి అంతర్గత పోరు వల్ల రచ్చకెక్కి విఫలమౌతూవస్తున్న వారికి గత వైకాపా ప్రభుత్వంలో కూడా అవకాశం కుదరలేదు. టిడిపి కూటమి ప్రభుత్వం రావడం ఇక్కడ 2017లో ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు ప్రస్తుత ఎమ్మెల్యేగా ఉండటం వీరికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. మరో మారు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో భాగంగా చకా చకా రేకుల పెడ్ల నిర్మాణాలు చేపట్టి ల్యాండ్ పొజిషన్ సంపాదించాలని భావిస్తున్నారు. గతంలో అడ్డుపడిన వారెవరు ప్రస్తుతం అటువైపు కన్నెత్తి చూడకపోవడం, స్పందించకపోవడంతో రేపల్లపాలెం నాయకులు రాజీ పడ్డారా అన్న అనుమానం అధికమైంది . రద్దయిన పట్టాలతో రాద్ధాంతం చేస్తున్న వీరి వైఖరి పై రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నకిలీ పట్టాలతో న్యాయస్థానాన్ని సైతం బురిడీ కొట్టించగల సమర్థులు ఈ భూ ఆక్రమణదారులు. సుమారు మూడు దశాబ్దాల క్రితం ఇచ్చిన పట్టాలు ఇప్పుడు చలామణిలోకి తేవాలని చూడటం వారి స్కెచ్ కు కారణంగా తెలుస్తుంది. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి కళ్ళ ఎదుట కుబ్జా జరుగుతున్నా స్థానిక విశాఖ రూరల్ తాసిల్దార్ సిబ్బంది గానీ, జీవీఎంసీ సిబ్బంది గానీ సరైన రీతిలో స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికార ఒత్తిళ్లకు కా, కాసులకు కక్కుర్తి పడి ఇక్కడి ఈ ఆక్రమనలపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు కుమ్మకుయ్యి మరో మారు రంగంలోకి దిగడంతో ఆ స్థలంలో రేకుల షెడ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి.

**ఫిర్యాదులున్నా.. చర్యలకు అధికారులు భేఖాతర్..**

మధురవాడ బక్కనపాలెం 80 అడుగుల రోడ్డు పక్కన ప్రభుత్వ బంజరు 1.29 ఎకరాల భూమి సర్వే నెంబర్ 214, రేవల్లపాలెం గ్రామానికి చెందిన నాగోతి వెంకట్రావు అనే వ్యక్తి , అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, రాజకీయ వ్యక్తులు తప్పుడు పట్టాతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు కావున విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ పి. సాయి మోహన్ అనే వ్యక్తి కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మధురవాడ బక్కనపాలెం 80 అడుగుల రోడ్డు పక్కన ప్రభుత్వ బంజరు 1.29 ఎకరాల భూమి సర్వే నెంబర్ 214, రేవల్లపాలెం గ్రామానికి చెందిన నాగోతి వెంకట్రావు అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాజకీయ వ్యక్తులు, తప్పుడు పట్టాతో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని, ఈ యొక్క సమస్య పై గతంలో కూడా పలు మార్లు పిర్యాదులు చేయడం జరిగిందని, కానీ అధికారులకు సమస్య విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఫిర్యాదుదారుడు వాపోయారు.

# వైకాపా బాటలోనే..'బంగ్లా పాలన'..!

(మొదటి పేజీ తరువాయి)

సాక్షాత్తు వైకాపా శ్రేణుల నుంచే వ్యతిరేకత వ్యక్తం అయింది. అంతేకాదు నగరపాలక సంస్థ పరిధిలో దాదాపు అన్ని డివిజన్లను కైవసం చేసుకున్న వైకాపాకు ఎదురుగాలి తప్పలేదు. అప్పట్లో ఎమ్మెల్యే కోలగట్ల రాజకీయ ఆధిపత్య తీరుతో నగర పాలన గాడి తప్పింది. దీని ఫలితంగా సాక్షాత్తు ఆ పార్టీకి చెందిన కార్పొ రేటర్లు సైతం ఎదురు తిరిగారు. కార్పొరేటర్లుగా ఏ అధికా రము లేకుండా నిర్వీర్యమయ్యారు. అదే ఎన్నికల్లో పార్టీ పుట్టి ముంచింది. ప్రస్తుతం కూటమి ఎమ్మెల్యే అదితి గజ పతిరాజు ముఖ్య అనుచరుడైన సదరు వ్యక్తి లేని పెత్తనాన్ని మీదవేసుకొని వ్యవహారాలను చక్క పెడుతున్న తీరు సాక్షా త్తు తెలుగు తమ్ముళ్లే జీర్ణించుకోలేకపోతు న్నారు.బంగ్లా తీరు పై తెలుగు తమ్ముళ్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు సైతం ప్రస్తుత పరిస్థితిపై నోరెళ్ళ పెడుతున్నారు. బంగ్లా రాజకీయ ఆధిపత్యంపై 'తమ్ముళ్లు ' గుస్సాతో ఉన్నారు. ఇదే తీరు కొనసాగితే అనతి కాలంలోనే బంగ్లాకు గడ్డుకాలం తప్పేటట్టే లేదు. ఏది ఉండకూడదో? దేనికి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసి కూటమి ప్రభుత్వానికి అవకాశం కల్పించారో.. అది నెరవేరాలంటే పాలనలో రాజ కీయ జోక్యం ఎంత తక్కువగా ఉంటే అంత మంచిదనే విష యాన్ని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. బంగ్లా తీరు మారకపో తే త్వరలోనే దాని ప్రభావం రాజకీయంగా కనిపించడం ఖా యం. మరిబంగ్లా పెద్దల తీరు మారుతుందా? వేచిచూద్దాం!

# సుందరీకరణ పనులు సత్వరమే పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం వద్ద ఏర్పాట్లు గూర్చి ఎఈ మంత్రికి వివరించారు. అరసవల్లి లో సుందరీకరణ పనులను పరిశీలించి సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ కు అభివృద్ధికి మూలం అరసవల్లి సూర్య నారాయణ స్వామి దేవస్థానమన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రం అభివృద్ధికి చురుకైన శాసన సభ్యులు, డైనమిక్ కలెక్టర్, అధికార యంత్రాంగం ఉందని, కేంద్రం నుండి ఇచ్చిన నిదులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటికి పాలకొండ రోడ్డు చిందర వరంగా ఉండేదని అధికారం చేపట్టిన వెంటనే పాలకొండ రోడ్డు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రథసప్తమి వేడుకలు ఎప్పుడూ ఒకరోజు మాత్రమే జరిగేవని, ప్రస్తుతం మూడు రోజులుగా నిర్వహణ జరుగుతుందన్నారు. గతంలో రథసప్తమి వేడుకల అంటే భయంతో వచ్చే వారని, ఈసారి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు వచ్చి అందరు నిర్భయంతో దర్శనం చేసుకోవచ్చునని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వేడుకగా ప్రకటించిందని, జిల్లా కలెక్టర్ అహర్నిశలు శ్రమించి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. మిల్లు జంక్షన్ వద్ద 12 రకాల సూర్య నమస్కారాలు జరుగుతాయన్నారు. సూర్యనారాయణ స్వామి శోభా యాత్ర 4.5 కిలోమీటర్ల డే అండ్ నైట్ జంక్షన్ నుండి అరసవల్లి వరకు జిల్లా కలెక్టర్ చాలా బాగా ఏర్పాటు చేశారు. మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆముదాలవలస జంక్షన్ నుండి అరసవల్లి దేవస్థానం వరకు జరుగుతున్న పనులను పరిశీలించి శ్రీకాకుళం రూపు రేఖలు మారనున్నాయన్నారు. పిపిపి పద్ధతిలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ప్రతీ ఇంటికి ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సూర్య నారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రసాదం స్కీం కింద వంద కోట్ల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఓఎన్జీసి, తదితర వాటి ద్వారా జిల్లాకు నిదులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి తీసుకువస్తారని వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అరసవల్లి దేవస్థానం ప్రాంతాల్లో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నట్లు వెల్లడించారు. భోగాపురం ఎయిర్ పోర్టు 2026 జూన్ నాటికి పూర్తి అయితే ఈ ప్రాంతం రూపు రేఖలు మారతాయన్నారు. రైల్వే జోన్ ఏర్పాటు జరుగుతోందన్నారు. ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్ కు 12 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకువచ్చినట్లు వివరించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ అయితే దానిని తప్పించి ముఖ్యమంత్రి నిదులు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఉద్యోగులు కష్టపడి పనిచేసి స్టీల్ ప్లాంట్ ను లాభాలబాటలో నడపాలని ఉద్యోగులకు తెలిపినట్లు పేర్కొన్నారు. అమరావతి లో పెద్ద ఎత్తున భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. సూపర్ సిక్స్ లో ప్రతీ హామీ నెరవేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ లో ఒకటి ఒకటీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. స్కూల్ పున: ప్రారంభం నాటికి పుస్తకాలుతో పాటు తల్లికి వందనం ఇస్తామని, మత్స్య కార భరోసా, ఇవ్వనున్నట్లు తెలిపారు. పోలవరానికి కేంద్ర ప్రభుత్వం నిదులు ఇచ్చిందని, పల్లె పండుగలో రహదారులకు 16 వందల కోట్లుతో మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. చిత్తశుద్ధి అంకిత భావంతో పనిచేస్తున్నామన్నారు. 64 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, ఎస్ఈ సుగుణాకరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, డిపిఓ భారతి సౌజన్య, సూర్య నారాయణ స్వామి దేవస్థానం ఈవో భద్రాజి, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు డీఆర్ఎంలు సంయుక్తంగా తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

సవివరంగా అంచనా వేశారు. సందర్శన సమయంలో, ఇద్దరు డీఆర్ఎంలు సిబ్బందితో నిమగ్నమై వారి యోగ్యత, నిర్వహణ పద్ధతులు మరియు భద్రత-సంబంధిత ఆందోళనలపై అభిప్రాయాన్ని సేకరించారు. ఈ తనిఖీ భద్రతా ప్రోటోకాల్‌లకు అనుగుణంగా ఉండేలా చూడడమే కాకుండా ప్రయాణీకుల సౌకర్యాలు మరియు మొత్తం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. డీఆర్ఎంలు లడ్డా-జిమిడిపేట సెక్షన్‌లోని లెవెల్ క్రాసింగ్ గేట్ 354 యొక్క భద్రతా ఆడిట్‌ను నిర్వహించారు, అక్కడ వారు గేట్‌మెన్, సిబ్బందితో సంభాషించి భద్రతా ప్రోటోకాల్‌లను పాటించడంలో వారి జ్ఞానం, నైపుణ్యాన్ని అంచనా వేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి పురోగతిని మరింత అంచనా వేయడానికి, డీఆర్ఎంలు రాయగడ నుండి విజయనగరం వరకు విండో ట్రైలింగ్ తనిఖీని నిర్వహించారు, ట్రాక్‌లు, వంపులు, వంతెనలు, పాయింట్లు రైల్వే క్రాసింగ్‌లు, సౌకర్యాల నిర్వహణను నిశితంగా గమనించారు. తనిఖీ సందర్భంగా పార్వతీపురం రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ప్రాజెక్టులు, స్టేషన్ అభివృద్ధి కార్యకలాపాలను సమీక్షించేందుకు డీఆర్ఎంలు ఇద్దరూ కూడా తనిఖీ చేశారు.

# ప్లాస్టిక్ కవర్లలో భోజనాలు తినొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

వస్తువులకు స్వస్తి చెప్పి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను వినియోగిం చాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా జీవీఎంసీ పారిశుధ్య కార్మికులకు ఆ వ్యర్థాలను అందించేలా ప్రజలు క్రమశిక్షణతో మెలగాలని కోరారు. వేడి వేడి ఆహార పదార్థాలను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లలో తీసుకువెళ్లడం ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులు ,సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యుల పరిశోధనలో తేలిందని తెలిపారు. నీటి నిర్వహణ పై మాట్లాడుతూ ఇంకుడు గుంతలను తవ్వి వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను సంరక్షించాలని , మురుగునీటిని నేరుగా సహజ నీటి ప్రవాహాలలోకి విడుదల చేయకుండా వాటిని శుద్ధి కర్మాగారాలలోకి తరలించి మురుగు నీటిని శుద్ధికరణ చేసి పరీక్షలు నిర్వహించి అవి పూర్తిగా శుద్ధి చేయబడ్డాయని నిర్ధారించుకున్నాకే ఆ నీటిని సముద్రంలోకి వదిలేలా పర్యవేక్షించాలని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రతినిధులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల జీవన విధానంలో మార్పులు రావాలని కోరారు. ఈ జీవన విధానం ప్రతి కుటుంబంలోనూ బాల్యం నుండే అవలంబించాలని దాని కోసం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠ్యాంశాలలో వీటి ప్రాముఖ్యతను ప్రచురించేలా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.. అదే విధంగా పర్యావరణ పరిరక్షణ పై పలు చట్టాలను ఆమె క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జె .సి శ్రీరామ్ మూర్తి , విశ్రాంత ప్రొఫెసర్లు ఎస్. రామకృష్ణారావు , ఉదయభాస్కర్ రెడ్డి, జీవీయంసి అధికారులు, పరిశ్రమల నుండి అధికారులు, జీవీఎంసీ యూసిడి విభాగం నుండి ఆర్.పిలు, జెడి ఫౌండేషన్ ప్రతినిధులు మరియు వివిధ ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంతో విష్ణుకుమార్ రాజు భేటీ



**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మంగళవారం భేటీ అయ్యారు. విజయవాడ ఉండవల్లి ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసిన బిజెపి ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ పీ. విష్ణుకుమార్ రాజు కలిసారు. ఈ భేటీలో విశాఖపట్నంలో పలు సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి విష్ణుకుమార్ రాజు తీసుకెళ్లారు. నగరంలోని పలు సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఆ సమస్యలను మాత్రం విష్ణుకుమార్ రాజు గోప్యంగా ఉంచుతున్నారు.

# నేడు ఎయిర్‌పోర్టులో ఎన్‌డీఆర్‌ఎఫ్ మాక్ డ్రిల్

**- ఏర్పాట్లను వీడియో కాన్ఫరెన్స్‌లో పరిశీలించిన విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్**




**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్ :**

ఎయిర్ పోర్ట్‌లో తుపాను, వరదలు వంటి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్‌సైజ్ ను బుధవారం ఉదయం విశాఖ విమానాశ్రయంలో నిర్వహించనున్నట్లుతెలిపారు. ఈ ఎక్సర్ సైజ్ నిర్వహణ సంసిద్ధతలో భాగంగా ఈరోజు టెబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగిందన్నారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినున్నట్లు వెల్లడించారు. ఎన్డీఎంఏ మెంబర్, లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ , మేజర్ జనరల్ ఏకే వర్మ, విశాఖ ఎయిర్ పోర్టు అథారిటీ డైరెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. విశాఖ ఎక్కువగా తుపానులకు ప్రభావితమవుతుందని, 2014లో హుదూద్ తుపాను విశాఖ నగరాన్ని నాశనం చేసిందని హుదూద్ తుపాను వల్ల విశాఖ విమానాశ్రయం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తుపాను ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్ యొక్క ఆవశ్యకత,ప్రాముఖ్యతను గుర్తించి, రేపు (29-01-2025) విశాఖ విమానాశ్రయంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిపట్ల ప్రజలు ఎలాంటి భయాందళోనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఇందులో తుపాను సమయంలో ఎలా నడుచుకోవాలనే అనే విషయాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ వలన అన్ని ప్రభుత్వశాఖలు తుపాను, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు మరింత సమర్థవంతంగా ఎదుర్కోని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలమన్నారు భవిష్యత్‌లో విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ముఖ్యపాత్ర పోషించే ఎన్డీఎంఏ, ఎస్డీఎంఏ, ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ , సివిల్ డిఫెన్స్, నేవీ, ఫైర్ సర్వీసెస్, పోలీసు, మెడికల్ అండ్ హెల్త్ , పిఆర్ అండ్ ఆర్డీ, ఇతర శాఖల అధికారులు,ఆపదమిత్ర వాలంటీర్లు, మాక్ ఎక్సర్‌సైజ్ లో పాల్గొనున్నారని పేర్కొన్నారు. అనంతరం ఎన్డీఆర్ఎఫ్ దళం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో వివిధ రకాల పనిముట్లు, సామాగ్రిని అధికారులు, భాగస్వామ్య సిబ్బంది పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ , ఆర్మీ , ఇండియన్ నేవీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో సీపీఐ జాతీయ కార్యవర్గ సమావేశాలు

**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు ఈ నెల 30, 31 తేదీల్లో విశాఖపట్నం నగరంలో జరుగుతాయని సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ సమావేశాలకు దేశం నలుమూల నుంచి పార్టీ కీలక నేతలు అందరూ హాజరు అవుతారని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పాలన, వివిధ రంగాల పరిస్థితిపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన చేయనున్నట్లు వివరించారు. సిపిఐ శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో 29 వ తేది సాయంత్రం 5 గంటలకు నగరంలో పౌర గ్రంథాలయంలో ఆధునిక భారత నిర్మాణంలో సిపిఐ పాత్ర భవిష్యత్తు సవాళ్లు అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సదస్సులో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా ప్రసంగిస్తారని తెలిపారు.

# అంబరాన్నంటిన శంబర సిరిమాను సంబరం

(మొదటి పేజీ తరువాయి)



స్థలానికి చేరుకున్నారు. అమ్మవారు యాత్ర స్థలంలో ఉండగా పూజారిని తీసుకువచ్చేం దుకు వాయిద్యాలతో యాత్రా స్థలం నుండి చదురు గుడికి వెళ్లారు.

**చదురు గుడి నుండి పూజారి యాత్ర స్థలానికి చేరుకొగా..**

అప్పటికే ఉపవాస దీక్షలో ఉన్న పూజారి జన్ని పేకాపు రామారావు చదురు గుడి లో అమ్మవా రికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఒక వ్యక్తి పూజారిని భుజంపై ఎక్కించుకొని యాత్రా స్థలం లో సిరిమాను వద్దకు తీసుకువచ్చారు. అప్పటికే అమ్మవారు యాత్రా స్థలంలో పూజారి కోసం ఎదురుచూస్తున్నారు. పూజారి సిరిమా ను అధిరోహించారు.

**తొలి పూజ కోసం అమ్మ వారి బయలు దేరగా... అమ్మ వెంట సిరిమాను కూడా..**

తొలి పూజ కోసం శ్రీ పోలమాంబ అమ్మవారు గిరడ వారింటికి బయలుదేరారు. అమ్మవారు బయలుదేరిన వెంటనే సిరిమాను కూడా యాత్రా స్థలం నుండి లక్షలాది మంది భక్తజన జై.. జై ధ్వనుల మధ్య , పాహిమాం పోలమాంబ తల్లి అంటూ భక్తుల కేరింతల చేయగా సిరిమాను యాత్రా స్థలం నుండి కదిలింది. ఈ సమయములో సిరిమానోత్సవం తిలకించే భక్తజనం పులకించి పోయి, సిరిమాను యాత్ర స్థలం నుండి కదలడంతో తన్మయం చెందిన భక్తజనం పరవశించి పోతాయి. యాత్రా స్థలంలో సిరిమాను అక్కడే మూడు మార్లు ప్రదక్షిణలు చేస్తుంది. తదుపరి సిరిమాను కూడా అమ్మవారి వేంటే తొలి పూజ కోసం గిరిడ వారింటికి కదులుతుంది. అమ్మవారు గిరడవారింట తొలి పూజ అందు కొని..., రెండవ పూజకోసం అప్పటి గ్రామ కరణం కుప్పి వారింటికి అడుగులు వేశారు. సిరిమాను తొలి పూజ కోసం గిరడ వారింటికి వెళ్లిగా అక్కడ గిరడ వారి కుటుంబీకులచే ప్రత్యేక పూజలు అందుకున్నారు. అమ్మవారు అప్పటి గ్రామ కరణం కుప్పిలి వారింట మలి పూజ అందుకుని, మూడవ పూజ కోసం అప్పటి గ్రామమునసబు అయిన పూడి చిన్నమనాయుడు కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లారు. తదుపరి సిరిమాను కూడా మలి పూజ కోసం కుప్పిలి వారి ఇంటికి వెళ్ళింది. అమ్మవారు పూడి వారింట మూడవ పూజ అందుకున్నాక తిరువీది కోసం కరణాల వీధి మీదుగా, పడుకు వీధి బయలుదేరారు. కుప్పిలి వారింట మలి పూజ అందుకున్న సిరిమాను , మూడవ పూజ కోసం అప్పటి గ్రామ మునసబు గా చెప్పబడే పూడి వారింటికి వెళ్లారు. పూడి వారిచే ప్రత్యేక పూజలు అందుకున్న సిరిమాను గ్రామములో ఊరిగేందుకు ప్రధాన వీధి గుండా పణుకు వీధి చేరుకున్నారు. పణుకు వీధి గుండా బయలుదేరిన అమ్మవారు పణుకు వీధి, గొల్ల వీధి, కొత్తవీధి, గాంధీనగర్ మీదుగా జన్ని వీధి గుండా బుధవారం నాడు ఉదయం 10 గంటల సమయానికి యాత్రా స్థలం లో గల గద్దే వద్దకు చేరుకుంటారు.

**సిరిమాను తిరుగుతుందిలా..**

యాత్రా స్థలం నుండి బయలుదేరిన సిరిమాను ప్రధాన వీధుల గుండా పనుకి వీధి చేరుకుంది. శంబర సినిమానోత్సయాన్ని తిలకించేందుకు, అమ్మ కరుణాకటాక్షాలు పొందేందుకు లక్షలాది మంది భక్తులు జాతరలో ప్రధాన ఘట్టమైన సిరిమాను సంబరాన్ని తిలకించేందుకు శంబర గ్రామం చేరుకోవడంతో గ్రామం కిక్కిరిసిపోయింది. వేలాది మంది భక్తులు సిరిమాను వెంట నడవగా గ్రామ యువత, పెద్దలు ఆలయ అధికారులు, పోలీసులు సిరిమాను ముందుకు సాగేందుకు సహాయ సహకారాలు అందించారు. పోలీస్ అధికారులు సిరిమాను తిప్పేందుకు అనువుగా రోప్ పార్టీని ఏర్పాటు చేసి సిరిమాను తిప్పారు. సిరిమాను ప్రధాన వీధి గుండా పనుకి వీధి, తదుపరి గొల్ల వీధి, కొత్తవీధి గాంధీనగర్ తిరిగి, జన్ని వీధి మీదుగా అమ్మవారి చదురు గుడి ని తాకుతూ... మెయిన్ రోడ్ కి ఐదు గంటల 45 నిమిషాలకు చేరుకుంది. తిరగవేయడంతో, సిరిమానోత్సవం విజయవంతం కావడంతో సిరిమాను తిప్పే యువత కేరింతలతో ఆనందం వ్యక్తం చేశారు. సిరిమాను ఊరేగింపు ముగించుకొని మెయిన్ రోడ్డు కి చేరిన పిదప పూజారికి భక్తులు ప్రత్యేక పూజలు అందించడం విశేషం. పూజారిని సిరిమాను తిప్పే వారిలో ఒక వ్యక్తి భుజంపై ఎక్కించుకో గా... సిరిమాను రధాన్ని పూర్వ ఆచారం ప్రకారం తిరిగ వేసారు. భుజంపై ఎక్కించుకున్న పూజారిని మోసుకుం టూ చదురు గుడికి తీసుకెళ్లారు. ఇది శంబర శ్రీ పోలమాంబ జాతర లో ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం రోజు సిరిమాను తో పాటు, అమ్మవారి ఘటాలు గ్రామములో ఊరేగే విధానం. సినిమానోత్సవాన్ని గ్రామ యువత, పెద్దలతో పాటు పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ శ్యాం ప్రసాద్ , అడిషనల్ దిలీప్ కిరణ్ , ఏ ఎస్ పి అంకిత సురాన్ ఆధ్వర్యంలో పార్వతీపురం ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు శ్రమించి సినిమానోత్సవాన్ని విజయవంతం చేశారు.

**పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



శంబర శ్రీ పాలమాంబ జాతరలో ప్రధాన ఘట్టమైన మంగళవారం నాడు సిరిమానోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను పోలమాంబకు సమర్పించి, కుటుంబ సమేతంగా పోలమాంబను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కుటుంబానికి ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు.

**ముత్యాలమ్మ మంత్రి ప్రత్యేక పూజలు**

తమ స్వగ్రామమై కవిరిపల్లిలో, తమ ఇంటి ఇలవేల్పు అయిన ముత్యాలమ్మ వారికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలందించారు. అమ్మవారి ఘటాలను మోసి మొక్కుబడిన చెల్లించుకున్నారు.

# విజయ సాయి రెడ్డి వల్ల విశాఖ బ్రాండ్ ఇమేజ్ దిగజారిపోయింది

**- ఆయన చేసిన అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలి - సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని డిమాండ్ - 30, 31 తేదీల్లో విశాఖలో సీపీఐ జాతీయ కార్యవర్గ సమావేశాలు : సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి**




**విశాఖపట్నం, జనవరి 28, మేజర్‌న్యూస్**

రాజకీయాలను వదిలేసినంత మాత్రాన మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి చేసిన అక్రమాలు మాయం కావని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి అన్నారు. మంగళవారం అల్లిపురంలోని సీపీఐ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని విజయసాయి రెడ్డి చేసిన అక్రమాలు, ఆగడాల కారణంగా విశాఖ నగరం బ్రాండ్ ఇమేజి మసక బారిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రతిపక్షంలో ఉండగా విజయసాయి రెడ్డి అక్రమాలపై సుప్రీంకోర్టుకు లేఖ రూపంలో ఫిర్యాదు చేశారని, ఇపుడు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అయినా ఎందుకు విచారణకి ఆదేశాలు ఇవ్వలేక పోతున్నారని నిలదీశారు. విజయసాయి రెడ్డి పై టీడీపీ నేతలు గతంలో చేసిన ఆరోపణల్లో నిజాలు ఇప్పుడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు విజయసాయి రెడ్డి పై చేసిన ఆరోపణలపై ఇప్పటికీ తగిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి అని డిమాండు చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను అడ్డం పెట్టుకొని విజయసాయి రెడ్డి చేసిన అడ్డగోలు వ్యవహారాలు అన్నిటిపై హైకోర్టు సిటింగు జడ్జి నేతృత్వంలో విచారణ జరపాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అక్రమాలకు పాల్పడి, రాష్ట్రాన్ని దోచేసిన విజయసాయి వంటి వారి పేర్లు రెడ్ బుక్ లో రాసుకోలేదా అని మంత్రి నారా లోకేష్ ను నిలదీశారు. విజయసాయి అక్రమాలపై ఎందుకు విచారణకు ఆదేశాలు ఇవ్వడం లేదో జనసేన అధినేత, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కూడా సమాధానం చెప్పాలని డిమాండు చేశారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటన చేసినంత మాత్రాన విజయసాయి రెడ్డి చేసిన అక్రమాలు అన్ని సక్రమాలు కావని కూటమి ప్రభుత్వం గ్రహించాలన్నారు. విజయసాయి రెడ్డి విశాఖపట్నం జిల్లా కేంద్రంగానే భారీగా అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఇందులో విశాఖపట్నం నగరం నడిబొడ్డున దసపల్లా భూములకు 22 ఏ ను రద్దు చేసి తన బందువులకు కట్టబెట్టేలా చేసిన కుట్ర వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని పేర్కొన్నారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులో ఎంతో ప్రాముఖ్యత కలిగిన కార్తీకవనం భూములను అధికార బలంతో లాగేసుకొని రాడిసన్ బ్లూ హోటల్ కట్టించిన వ్యవహారంపై విచారణ జరపాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉన్నదని పేర్కొన్నారు. కార్తీక వనం ఎదురుగా ఉన్న కొండపైన బేపార్కు హోటల్ కూడా తన బందువులకు దక్కేలా చేసిన అక్రమ వ్యవహారం పైనా విచారణ చేపట్టాలని డిమాండు చేశారు. భీమిలి మండలంలోని కాపులుప్పాడ దగ్గర 100 ఎకరాల భూమి దోపిడీ పైనా విచారణ జరపాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి తన కోసం రాజప్రాసాదం కట్టుకోవడం కోసం ఋషికొండలో జరిపిన విధ్వంసం లో భాగంగా జరిపిన తవ్వకాల్లో పెద్దఎత్తున గ్రావెల్, రాయిని విజయసాయి రెడ్డి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్టు వచ్చిన ఆరోపణపై కూడా విచారణ జరపించాలని డిమాండు చేశారు. విశాఖపట్నం జిల్లాలోని ఆనందపురం మండలం తరువాద పంచాయతీ లో సర్వే నెం 1 లో తన కుమార్తె నిర్వహణలో అంతర్జాతీయ ప్రమాణాలతో విశ్వ విద్యాలయం కడతామని 120 ఎకరాల ప్రభుత్వ భూమిని కొట్టేసినట్టు వచ్చిన ఆరోపణలపైనా విచారణ చేపట్టాలని డిమాండు చేశారు. విజయసాయి అక్రమాల్లో ఇవి కొన్ని మాత్రమేనని, అధికారాన్ని అర్డం పెట్టుకొని వ్యాప్తంగా ఈ తరహా అక్రమాలతో వేల కోట్ల అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయాలను వదిలేసారు. కదా ఇక ఆయనపై ఏ చర్యలు ఉండవేమో అనే చర్చ ప్రజల్లో జరుగుతున్నదని పేర్కొన్నారు. రాజకీయాలను, అధికారాన్ని అడ్డం పెట్టుకొని విజయసాయి అక్రమాలపై సమగ్ర విచారణ జరుపకపోతే కూటమి ప్రభుత్వ పెద్దలకి అందులో భాగ స్వామ్యం ఉందని భావించే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా చిత్త శుద్ధితో విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండు చేశారు.

# జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిమ్స్ పిజియోథెరపీ విద్యార్థినికి రజత పతకం




నెల్లిమర్ల, జనవరి 28, మేజర్ న్యూస్:

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిమ్స్ పిజియోథెరపీ విద్యార్థిని సత్తాచాటారు. పవర్ లిఫ్టింగ్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన ఆర్ వందనని తల్లిదండ్రులు లక్ష్మి గాయిత్రి, శంకరరావు, కోచ్ మహేష్ ని మిమ్స్ చైర్మెన్ అల్లూరు సత్యనారాయణ, మిమ్స్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రవీణ్ వర్మ, డీన్ డాక్టర్ లక్ష్మీ కుమార్ మంగళవారం అభినందించారు. వందన ఈనెల 19 నుంచి 22 వరకూ చత్తీస్‌గఢ్ లో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని రజత పతకం సాధించారు. వందన అంతర్జాతీయ పోటీలలో రాణించాలని వారు అకాంక్షించారు. వందనని అభినందించిన వారిలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురాం, అకడమిక్ డైరెక్టర్ వేణుగోపాల్ రావు, పిజియోథెరపీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, వ్యాయామ అధ్యాపకలు కళావెంకట రావు, ఎఓ గణేష్ ఉన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్



విజయనగరం టౌన్ , జనవరి28 , మేజర్ న్యూస్ :

పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు అధికంగా నివాసం ఉండే విజయనగరం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 50వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ లో మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో శ్రీ సత్తెమ్మ తల్లి హెల్ప్ లైన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్ఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థోపెడిక్ డాక్టర్ గా విశేష ఖ్యాతి గడించిన డాక్టర్ శ్రీరామమూర్తి గారు తన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా పేదలకు విశేషమైన వైద్య సేవలు అందజేయడం ఎంతో సంతోషదాయకం అన్నారు. వైయస్సార్ నగర్ కు చెందిన శ్రీ సత్తెమ్మ తల్లి హెల్ప్ లైన్ నిర్వాహకులు ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మంచి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని వివిధ విభాగానికి సంబంధించి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు, మందులు కూడా అందజేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్తెమ్మ తల్లి హెల్ప్ లైన్ అధ్యక్షులు ఎం.ఉమామల్లికార్జునరావు, సెక్రటరీ ఎం.పీ.వి.ఎల్.నరసింహమూర్తి, ట్రెజరర్ వి.వెంకటేశ్వర్లు%ఁ% సభ్యులు, శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు%ఁ% సిబ్బంది, జనసేన నాయకులు పత్తిగిల్లి వెంకటరావు, సంపత్ ఈశ్వరరాజు, షేక్ మారేష్, ముని లక్ష్మణరావు,చిన్నారావు, ముని ప్రవీణ్, కనకల రాజు, స్థానిక కూటమి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

పార్వతిపురం రూరల్ జనవరి 28 (మేజర్ న్యూస్):





మండలంలోని డోకి శీల జి టి డబ్ల్యూ ఏ హెచ్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తెలుగు టీచర్ వై శ్రీను తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు ఎం వాసు వాసుదేవరావు నాయుడుకు ఉత్తమ అవార్డులు వరించాయి. ఇటీవల జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ పీవో చేతులమీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు .విషయం తెలుసుకున్న ఆశ్రమం పాఠశాల హెచ్ఎం తో పాటు వార్డెన్ ,సహ ఉద్యోగులు వీరిద్దరిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం మరింత చిత్త శుద్ధిగా పాటుపడాలని, పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా వాసుదేవరావు గిరిజన విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిగా నింపుతూ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అనేకమందిను పాల్గొనేటట్లు శిక్షణ ఇచ్చారు.

# ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



నెల్లిమర్ల, జనవరి 28, మేజర్ న్యూస్:

ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మంగళవారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను, సిసి కెమేరాలను పరిశీలించారు. సిసి కెమేరా ఫీడ్ ను ప్రతీ 15 రోజులకోసారి భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్డిఓ డి.కీర్తి, తాహసీల్దార్ సుదర్శన్, ఎన్నికల సూపరింటెండెంట్ భాస్కర్రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.ఫోటో: గోదాం పరిశీలన

# అప్పటి తప్పులు... ఇప్పుడు తిప్పలు.

## -శివారు గ్రామాలు, కాలనీలకు అందని త్రాగునీరు...

## -ప్రత్యామ్నాయ పనుల్లో ఆర్డబ్ల్యూఎస్



పార్వతీపురం రూరల్ జనవరి 28 (మేజర్ న్యూస్):

గత వైసిపి పాలన లో జరిగిన తప్పులు నేడు అధికారులకు తిప్పలు తెచ్చిపెడుతున్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల్ దర్ మిషన్ పథకం అభాసపాలవుతుంది. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు ఇవ్వాలన్న లక్ష్యం ఉన్నప్పటికీ అప్పటి అధికారులు కాంట్రాక్టర్లు కొమ్ముక్కై చేసిన పొరపాట్లు తో గ్రామీణ ప్రాంతాల్లోని శివారు కాలనీలో వీధుల్లోకి పూర్తిస్థాయిలో నీరు సరఫరా కావడం లేదు. త్రాగునీరు అందకపోవడంతో ప్రజలు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇప్పటికే మండలంలోని చొక్కాకు వాని వలస గ్రామస్తులు త్రాగునీరు కోసం ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే డోకి శీల పంచాయతీ పరిధిలో గల బుచ్చింపేట గ్రామస్తులకు నేటికీ సమస్యగానే ఉంది. ఈ గ్రామంలో జల్ మిషన్ పథకం ద్వారా కొళాయిలను ఏర్పాటు చేశారు, తప్ప ఒక్క చుక్క నీరు కూడా సరఫరా కావడం లేదు. పూర్తిస్థాయిలో నీరు రాకపోవడంతో గిరిజనులు వాగుల్లో నీరును త్రాగి ఎప్పటికప్పుడు అనారోగ్య పాలవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఒక్కటే కాకుండా మండలంలో గల అన్ని పంచాయతీల్లో ఎక్కడో ఒక మూల ఈ పథకం నిరుపయోగంగానే మారిందని చెప్పాలి. లక్ష్యమైతే మంచిదైనప్పటికీ అది అమలు చేయడంలో అధికారుల యంత్రాంగం విఫలమైందని చెప్పాలి అప్పటి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వైసిపి నాయకుల చెప్పు చేతల్లోకి వెళ్లిపోవడంతోనే ఈ పథకం పూర్తిస్థాయిలో ప్రజలకు నీరు అందించడంలో విఫలమయ్యారు ఎక్కడికక్కడ కాంట్రాక్టర్లకు మొక్కుబడిగా పనులు చేయించి లక్షల కోట్ల రూపాయల నిధుల్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అప్పటి తప్పులకు సరిదిద్దును ఎక్కువనే ప్రయత్నంలో భాగంగా ఇప్పుడేమో ఆర్డబ్ల్యూ శాఖ అధికారులు నిద్ర మొత్తు వదిలి ప్రత్యామ్నాయ పనులు చేస్తున్నారు. ఇందులో భాగంగా సమస్య ఆత్మకంగా ఉన్న గ్రామాల్లో త్రాగునీరు సరఫరా చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడం, కులాయి కనెక్షన్లకు నీరు వచ్చేలా మరమత్తులు చేస్తున్నారు. పుట్టూరు గ్రామంలో పలు వీధులకు త్రాగునీరు అందకపోవడంతో ప్రత్యన్న ఏర్పాట్లను ఆర్డబ్ల్యూఎస్ జెఈ బసవరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ పనులకు సంబంధించి కొత్తగా పైప్ లైన్లు ఏర్పాటు, కొళాయి కనెక్షన్లు వాటికి సంబంధించి ట్యాప్ లు బిగించడం ట్యాంకుల క్లోరినేషన్ వంటివి నిర్వహించారు ఏదేమైనా గతంలో చేసిన తప్పిదాలకు నేడు అధికారులకు తిప్పలు తప్ప లేదని చెప్పాలి.

# గ్యాస్ కార్యాలయంలో అస్తవ్యస్తం

## -సక్రమంగా లేని రికార్డులు

## -తనిఖీ కెళ్ళిన అధికారులకు ముచ్చమటలు..



పార్వతీపురం రూరల్ జనవరి 28 (మేజర్ న్యూస్):

పట్టణంలో గల భారత్ గ్యాస్ కార్యాల యం రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పరిసరాలు అస్తవ్యస్తంగా ఉండడం చూసి తనిఖీకి వెళ్లిన అధికార యంత్రాంగానికి ముచ్చెమటలు పట్టాయి. భారత్ గ్యాస్ బాగోతంపై ఇటీవల పత్రికల్లో కథనాలు రావడంతో జిల్లా యంత్రాంగం స్పందించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఎస్ఓ కార్యాలయానికి చెందిన సూపర్నెంట్ నరేష్ కుమార్ తన సిబ్బందితో పట్టణంలోని సారికి వీధిలో గల భారత్ గ్యాస్ కార్యాలయాన్ని సందర్శించారు. మంగళవారం ఆకస్మికంగా భారత్ ఎస్ కార్యాలయాన్ని అధికారులు సందర్శించినప్పుడు అక్కడ అస్తవ్యస్త పరిస్థితులను చూసి కంగు తిన్నారు. ఒక్క రికార్డు కూడా పూర్తిస్థాయిలో లేకపోవడం, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం ,అలాగే గ్యాస్ ఏజెన్సీకి అనుమతులు ఎవరు పొందారు ప్రస్తుతం ఎవరు నిర్వహిస్తున్నారు అన్నది పొంతలు లేకపోవడం ప్రధానంగా గ్యాస్ సిలిండర్లకు సంబంధించి స్టాక్ ఎంత మేర ఉంది ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దీపం పథకం ద్వారా ఎంత మంది లబ్ధిదారులకు సిలిండర్లు అందించారు అన్నదానిపై పూర్తి వివరాలు అధికారులకు లభించకపోవడంతో చేసేదేమీ లేక ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. స్థానికంగా ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ సభ్యులు అధికారులకు పొంతలు లేని సమాధానం చెప్పడం ఫోన్లో కార్యక్రమం నిర్వహించుకోమని సూచించడం అవసరమైతే తెర వెనక ఉన్న పెద్దలతో రాజకీయ నాయకులతో మాట్లాడుకుంటామని డిఎస్ఓ కార్యాలయ అధికారులకు కొందరు వ్యక్తులు అనడంతో అసలు ఏం జరుగుతుందో తెలియక ఏం చేయాలో తెలియక అధికారులకు తోచలేదు. ఒక దశలో ఉన్న పత్రాలు స్వాధీనం చేసుకొని తమ వెంట తీసుకుంటామని ఉన్నతాధికారులకు వచ్చి కలిసి పూర్తి వివరాలు పత్రాలు సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాలు, లీజు అగ్రిమెంటు అనుమతులు ఉంటే డిఎస్ఓ కార్యాలయానికి రావాలని సూపర్ ఇంటెండ్ నరేష్ చెప్పడంతో విషయం ఒక కొలిక్కి వచ్చింది. వాస్తవానికి భారత్ గ్యాస్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్న మాట ఇప్పటిది కాదు ప్రభుత్వం ఒకరి పేరు మీద అనుమతులు ఇస్తే ఆ ఏజెన్సీ నిర్వహణ బాధ్యతలు స్థానికంగా మరికొందరు నిర్వహిస్తున్నారు. దీంతో యాజమాన్యానికి ఉన్న ప్రస్తుత సబ్ డీలర్కు మధ్య వివాదాలు నెలకొండడంతో ఏం జరుగుతుందో తెలియక గ్యాస్ వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి భారత్ గ్యాస్ పై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోతే వినియోగదారులకు తిప్పలు తప్పవని చెప్పాలి

# ఘనంగా చిక్కాల రామారావు జన్మదిన వేడుకలు.



పాయకరావుపేట జనవరి 28 మేజర్ న్యూస్.

పాయకరావుపేట వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు జన్మదిన వేడుకలు పెంటకోటలో ఆయన నివాసం వద్ద ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.వైసీపీ పార్టీ మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్,కురసాల కన్నబాబు,మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు,మాజీ ఎమ్మెల్యే కర్ణం ధర్మ శ్రీ,బొడ్డేటి ప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ డి.వి సూర్యనారాయణ రాజు,దగ్గుపల్లి సాయి తదితరులు చిక్కాల రామారావు జన్మదిన వేడుకల్లో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు,చిక్కాల అభిమానులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని చిక్కాల రామారావు చేత కేక్ కట్ చేయించి,గజమాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# జిల్లా ఉత్తమ హెల్త్ అసిస్టెంట్ గా జె. వి ప్రసాద్

కొత్తవలస. జనవరి 28 మేజర్ న్యూస



౯.76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్న జె.వీ ప్రసాద్ కు జిల్లాస్థాయి ఉత్తమ హెల్త్ అసిస్టెంట్ గా ఎంపికయ్యారు. ఆదివారం నాడు విజయల నగరం జిల్లా కలెక్టర్ డాక్టర్బి.ఆర్అంబేద్కర్ ,డిఎం అండ్ హెచ్వో చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.చేసిన సేవలు గుర్తింపునిస్తాయని వారు ఈయన్ని కొనియాడారు.జె వి. ప్రసాద్ గడిచిన 23సంవత్సరాలుగా హెల్త్ అసిస్టెంట్ గా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. ఈ విషయంపై స్పందించిన వైద్యాధికారిడాక్టర్ సీతల వర్మ మా %ూఎజ% ఉద్యోగికి ఇటువంటి గుర్తింపు రావటం మా అందరికీ గర్వకారణం అని అన్నారు ఈ మేరకు ఆమె పీహెచ్సీలో మంగళవారం హోమియోపతి డాక్టర్ తిరుపతిరావు సిబ్బంది తో కలిసి జెవి ప్రసాద్ ను సాలువ తో ఘనంగా సన్మానించారు. ప్రజలకు మరింత సేవ చేసి రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు సాధించాలని సీతల్ వర్మ అన్నారు అనంతరం తోటి సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో %జఎఉ% అప్పలకొండ, %ూఎచీ% రావణమ్మ, %ఎు% బేబీరాణి, %ూ% సూరిదేముడు, %ఖజ% విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ మంగమ్మ, అనిల్, శ్రీను పాల్గొన్నారు.

# తట్టబంద లో బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

రాధిక మతం జనవరి 28 మేజర్ న్యూస్ :



మండలంలో తట్టబంద గ్రామంలో తలపెట్టిన బాల్య వివాహాన్ని ఐ సి డి ఎస్, జిల్లా బాలిక సంరక్షణ అధికారులు మంగళవారం అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన పదహారేళ్ల బాలికకు ఆమె ఇంట్లోనే ఉంటున్న మేనమామతో వివాహం జరిపించేందుకు పెద్దలు నిశ్చయించారు . ఫిబ్రవరి 16న వివాహం చేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ అధికారులు, జిల్లా బాలిక సంరక్షణ అధికారులు మంగళవారం బాలిక ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వలన ఎదురయ్యే అనర్థాలను బాలిక తల్లిదండ్రులకు వివరించారు. ఈ కారణంగా వివాహాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు. చట్టరీత్యా ఈ వివాహం నేరం అయినందున ఈ వివాహం వాయిదా వేసుకుంటున్నామన్న అగ్రిమెంట్ కూడా ఇవ్వాలని కోరారు. సర్పంచ్ రమణ , మాజీ సర్పంచ్ నరసింహులు, సమక్షంలో వివాహం వాయిదా వేయుటకు బాలిక తల్లిదండ్రులు అంగీకరించారు.

# మురికి కుపాన్ని తలపిస్తున్న తట్ట బంద జంక్షన్

రావికమతం జనవరి 27 మేజర్ న్యూస్ :



పది గ్రామాలకు ముఖ్య కూడలి అయిన మండలంలో తట్టబంద జంక్షన్ గత కొంతకాలంగా డ్రైనేజీ కన్నా అధ్వానంగా దర్శనమిస్తుంది. అనకాపల్లి, రావికమతం, కన్నూరు పాలెం, కొత్తకోట గ్రామాలను కలుపుతున్న ఈ జంక్షన్ నిత్యం రద్దీతో ఉంటుంది. ఈ ప్రాంతంలో విరివిగా సాగు అయ్యే సరుగుడు లారీలు, క్వారీ లారీలు రాకపోకలతో రోడ్డు గోతులు తో నిండిపోయింది. ఈ కారణంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలు, గృహ యజమానులు కు చెందిన వాడుక నీరు ఈ రోడ్డుపై చేరి మురికి కూపం లా మారింది. దీని నుంచి వెద జల్లె దుర్వాసన భరించలేకపోతున్నామని గ్రామస్తులు పంచాయతీ పాలకులకు, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి స్పందన లేదనీ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించి శిధిలమైన రోడ్డును పునరుద్దించాలని ఈ పంచాయతీకి చెందిన వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# 30 మంది ని కంటి ఆపరేషన్స్ ఎంపిక

## -అందత్వ నివారణ మన కర్తవ్యం : వైద్యధికారి డా " గోపాలకృష్ణ :

కొత్తవలస. జనవరి 28 మేజర్ న్యూస్



మండలం లోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 8 సచివాలయాలలో ఉచిత నేత్ర వైద్య శిభిరాలు నిర్వహించి, స్క్రీనింగ్ చేసి 30 మందికి కేటరక్ట్ ఆపరేషన్స్ కి ఎంపిక చేసి శ్రీ వెంకటేశ్వర పుష్ప గిరి కంటి ఆసుపత్రి విజయనగరం కి బస్సు లో ఉచిత కంటి ఆపరేషన్స్ కి పంపించినట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ సి. హెచ్. ఈశ్వరరావు మంగళవారంతెలిపారు. అందరికి బీపీ, షుగర్, చెక్ చేసి ఆధార్, రేషన్ కార్డు, ఎన్. టి. ఆర్. ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్స్ చేస్తారని తెలిపారు. ఉచితంగా రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేసి ఉచిత భోజన సదుపాయాలు కల్పించి ఆపరేషన్ తర్వాత మళ్ళీ వీరిని ఉచిత ప్రయాణం బస్సు ద్వారా ఇంటికి చేరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్. వి. పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎ. ఎన్. ఏమ్స్ వరలక్ష్మి, జ్యోతి తులసి లక్ష్మి, ఆశ వర్కర్స్, రేవతి,విజయలక్ష్మి, రామలక్ష్మి, వెంకటలక్ష్మి, కనకమహాలక్ష్మి లు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా సమయం ఆదా

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికల్యాణచక్రవర్తి

విజయనగరం బ్యూరో, జనవరి 28 ,మేజర్ న్యూస్ :



మధ్యవర్తిత్వం ద్వారా చాలా కేసుల పరిష్కారంలో సమయాన్ని ఆదా చేయవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తి అన్నారు. 40 గంటల మీడియేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా రెండవ రోజు శిక్షణలో ఉన్న న్యాయవాదులను ఉద్దేశించి జిల్లా న్యాయమూర్తి ప్రసంగించారు. మధ్యవర్తిత్వంలోని మెలకువలను నేర్చుకోవడం ద్వారా కేసులను చాలా సులభంగా పరిష్కరించవచ్చునని అన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాము ఇందుకు ఉపయోగపడుతుందని, వ్యాజ్యాలను మానవతా దృక్పథంతో పరిశీలించి, ఉభయ పార్టీల ద్వారానే పరిష్కారం రాబట్టాలని న్యాయవాదులకు సూచించారు.ఈ మధ్యవర్తిత్వము వల్ల ఉభయ పార్టీలకు సమయంతోబాటు, డబ్బు వృధా కాకుండా ఉంటుందని అదేవిధంగా కోర్టులో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసులకు పరిష్కారం చూపవచ్చునని సూచించారు. వ్యాజ్యాల పరిష్కారానికి రాజీ కూడా ఒక మార్గమేనని ఆయన చెప్పారు. శిక్షణ పొందుతున్న ఉమ్మడి జిల్లాల న్యాయవాదులను, శిక్షణా కార్యక్రమం నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శిక్షణను అందిస్తున్న మాస్టర్ ట్రైనీస్ తో మాట్లాడారు.ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి టివి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం



**నెల్లిమర్ల, జనవరి 28, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల రూరల్ మండలంలో కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి యాత కులానికి చెందిన కల్లు గీత కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ సీఐ వెంకటరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యాత కులానికి చెందిన కల్లు గీత కార్మికుల కోసం ప్రభుత్వం కేటాయించిన దుకాణం నెల్లిమర్ల రూరల్ మండలంలో ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాకు చెందిన గీత కార్మికులు తమ కుల, నివాస, ఆదాయ, ప్రభుత్వం జారీచేసిన ఏదైనా గుర్తింపు కార్డు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా తమకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తుతో పాటు రూ. 2 లక్షలు రుసుం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు నెల్లిమర్ల పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్ ని సంప్రదించాలని సీఐ సూచించారు.

## ఖాదర్ బాబాకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చాదర్ సమర్పణ..



**విజయనగరం టౌన్ ,జనవరి 28, మేజర్ న్యూస్ :** విశ్వశాంతిదూత హజరత్ బాబా ఖాదర్ వలీ మహాత్ముల వారి 66 వ మహా సూఫీ సుగంధ మహోత్సవాలు ఫిబ్రవరి 8,9,10 తేదీల్లో విజయనగరం బాబా మెట్టలో జరగనున్నాయి. ఈ మహోత్సవాలకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ జనాబ్ అబ్దుల్ అజీజ్ ను ఆహ్వానిస్తూ ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ఎం డీ ఖలీలుల్లా షరీఫ్ మంగళవారం విజయవాడలోని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా ఉత్సవ సంప్రదాయాన్ని గుర్తు చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఖాదర్ బాబా వార్కి పవిత్ర చాదర్ ను సమర్పించింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సామాజిక రంగాల్లో ధర్మకర్త డా. ఖలీల్ బాబు చేస్తున్న సేవలను గుర్తించిరాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ జనాబ్ అబ్దుల్ అజీజ్, బోర్డ్ డైరెక్టర్ జనాబ్ ఖాజా, బోర్డు మెంబర్లుప్రశంసించారు.

## రబీ పంటలకు ఈపంట నమోదు చేసుకోవాలి

**నెల్లిమర్ల, జనవరి 28, మేజర్ న్యూస్:**



రబీ లో వేసిన పంటలను రైతులు ఈపంట, ఈకేవైసీ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ సూచించారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఈపంట నమోదు ఫిబ్రవరి 15 తేదిలోగా చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె అపరాలు, రాగిపంటలను పరిశీలించి సమస్య రక్షణ చర్యలు గురించి వివరించారు. ఈ పంట నమోదు చేసుకున్న వారికే ప్రభుత్వ వ్యవసాయ పథకాలు వర్తిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో విఎ ఎ రూపావతి, రైతులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల రిజర్వేషన్ మద్యం దుకాణానికి దరఖాస్తులు ఆహ్వానం

**కొత్తవలస, జనవరి : 28 మేజర్ న్యూస్**



కొత్తవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో కల్లుగీత(యాత) కులాలకి రిజర్వేషన్ ప్రాతిపదికన, జిల్లా యూనిట్ గా ఒక మద్యం షాప్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారిచే కేటాయించాబడి దానికి సంబంధించిన నోటిఫికేషన్ జారి చేయబడినది. అందుకు గాను దరఖాస్తు 27.01.2025 నుండి 05.02.2025 సాయంత్రం 05 గంటల సమయము వరకు కొత్తవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో స్వీకరించబడును. అదే విధముగా దరఖాస్తునకు ఆన్లైన్ సౌకర్యం కూడా కలదు. పూర్తి వివరములకు కొత్తవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వారిని సంప్రదించగలరు అని కొత్తవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజశేఖర్ నాయుడు తెలిపారు..

## పత్రికా ప్రకటన పర్యావరణ పరిరక్షణ పై జీవీఎంసీలో వర్క్ షాప్



**విశాఖపట్నం ,జనవరి 28:** విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు సహకరించాలని విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సివిల్ జడ్జి ఎం. వెంకట శేషమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ( డి.ఎల్. యస్.ఎ) సంయుక్తంగా జీవీఎంసీతో కలిసి సుస్థిర నీటి నిర్వహణ, ప్లాస్టిక్ మరియు ఘన వ్యర్థ పదార్థాలను నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం అనే అంశంపై వర్క్ షాప్ మరియు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంస్థలను ఉద్దేశించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి చెప్పి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు ఆ వ్యర్థాలను అందించేలా ప్రజలు క్రమశిక్షణతో మెలగాలని కోరారు. వేడి వేడి ఆహార పదార్థాలను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లలో తీసుకువెళ్లడం ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులు ,సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యుల పరిశోధనలో తేలిందని తెలిపారు.నీటి నిర్వహణ పై మాట్లాడుతూ ఇంకుడు గుంతలను తవ్వి వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను సంరక్షించాలని , మురుగునీటిని నేరుగా సహజ నీటి ప్రవాహాలలోకి విడుదల చేయకుండా వాటిని శుద్ధి కర్మాగారాలలోకి తరలించి మురుగు నీటిని శుద్ధికరణ చేసి పరీక్షలు నిర్వహించి అవి పూర్తిగా శుద్ధి చేయబడ్డాయని నిర్ధారించుకున్నాకే ఆ నీటిని సముద్రంలోకి వదిలేలా పర్యవేక్షించాలని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రతినిధులకు సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రజల జీవన విధానంలో మార్పులు రావాలని కోరారు. ఈ జీవన విధానం ప్రతి కుటుంబంలోనూ బాల్యం నుండే అవలంబించాలని దాని కోసం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,పాఠ్యాంశాలలో వీటి ప్రాముఖ్యతను ప్రచురించేలా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు.. అదే విధంగా పర్యావరణ పరిరక్షణ పై పలు చట్టాలను ఆమె క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలోజె .సి శ్రీరామ్ మూర్తి , విశ్రాంత ప్రొఫెసర్లు ఎస్. రామకృష్ణారావు , %జు%. ఉదయభాస్కర్ రెడ్డి, జీవీయంసి అధికారులు, పరిశ్రమల నుండి అధికారులు, జీవీఎంసీ యూసిడి విభాగం నుండి ఆర్.పిలు, జెడి ఫౌండేషన్ ప్రతినిధులు మరియు వివిధ ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.పౌర సంబంధాల అధికారి జీవీఎంసీ




## భూ దాతల ఆందోళనకు సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్.

**దుంబ్రిగుడ, జనవరి 28 మేజర్ న్యూస్:-** ఏకలవ్య పాఠశాల నిర్మాణంకు భూములు ఇచ్చిన ధాతలకు ఉద్యోగాలు కల్పించి నియమించాలని కోరుతూ భూ దాతలు చేపట్టిన ఆందోళనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి పి చిన్న స్వామి సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. తక్షణమే వారికి ఉద్యోగాలు కల్పించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పరశు రాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్



**నర్సీపట్నం జనవరి 28 మేజర్ న్యూస్:** నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాల విజయ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లి కి చెందిన బోలెం రాజబాబు సతీమణి లక్ష్మి ?1,54,215 చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ ఆరు నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని 16 మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు కృషి చేశారు అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సలర్ రాజుల నాయుడు, సబ్బవరపు అప్పలనాయుడు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఏసియన్ పారా ఒలింపిక్స్ లో సత్తా చాటిన గిరిజన బాలిక.

### -గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీకే తలమాణికం ఈ బాలిక.






**గుమ్మలక్ష్మీపురం, జనవరి 28, (మేజర్ న్యూస్).** గుమ్మ లక్ష్మీపురం మండలం లోని మారుమూల గిరిజన గ్రామం గుల్లలంక గ్రామానికి కిల్లక లలిత సూపర్ పవర్ చైనాలో కల హ్యా%శీ%గ్లా నగరం లో 2023-2024 సంత్సరం లో జరిగిన (పారా)దివ్యంగుల ఆసియన్ పారా అథ్లెటిక్స్ క్రీడాపోటీలలో సత్తా చాటింది.1500 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్,అదేవిదంగా వరల్డ్ పారా అథ్లెటిక్స్ బెంగుళూరు ఇండియా లో జరిగిన పోటీలలో సిల్వర్ మెడల్ సాధించారు. 2024 లో మొరోకో దేశంలో మార్రాకెన్ నగరం లో కూడా 5వ స్థానం సాధించారు. వీటి తో పాటుగా జాతీయ స్థాయి పోటీలలో సుమారుగా 10 కి పైన వివిధ క్రీడాంశాల లో పథకాలు సొంతం చేసుకున్నారు.తన తల్లిదండ్రులు పూర్తిగా నిరక్షరాశులు అయినప్పటికీ తనకు క్రీడల్లో సాధ్యమైనంతవరకు ప్రోత్సహించినట్లు తెలిపింది.ఈమేరకు పాలకొండ డివిజన్ కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులు లలితను మంగళవారం సన్మానించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చింతకాయల విజయ్: నక్క అచ్చయ్య కుటుంబానికి సొంత నిదులు 1.50 లక్షల ఆర్థిక సహాయం



**నర్సీపట్నం జనవరి 28 మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం, ఏపీ పురం పంచాయతీ ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నక్క అచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆ కుటుంబానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తన వ్యక్తిగత నిధుల నుండి ?1,50,000 సహాయం అందిస్తామని ఇచ్చిన మాటను నెరవేర్చారు. మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఆయన, మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి నివాసం వద్ద చింతకాయల పద్మావతి చేతుల ద్వారా నక్క అచ్చయ్య కుమారులు నక్క పద్మరాజు, నక్క గోవింద్ రాజులకు ?1,50,000 చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, అనకాపల్లి జిల్లా సెక్రటరీ నక్క రమణ, సర్పంచ్ పైల రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ పారుపల్లి రామచంద్ర, ఎంపీటీసీ లోక లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలోనే నిలిచిన గోకులాలు పట్టించుకోని ప్రజా ప్రతినిధులు.

### -ఎన్ ఆర్ జి ఎస్ అధికారుల అశ్రదే కారణంగా లబ్ధిదారుల ఆరోపణ



**కొయ్యూరు జనవరి 28మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గో కులాలకు అధికారుల అశ్రద్ధ కారణంగా గ్రహణం పట్టింది. దేవుడు వరమిచ్చిన పూజారి "అనుమతించలేదు" అన్న చందంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలకు సంబంధిత అధికారులు పక్కన పెడుతున్నారు అనడానికి గోకులాల పనులే నిదర్శనం. మండలానికి రెండు నెలల క్రితం 90 గో కులాలు, కోళ్ల ఫారం షెడ్లు మంజూరయ్యాయి. నవంబర్ నెలలో పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి గోకులాలకు శంకుస్థాపన చేశారు.ఈ పనులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం( ఎన్ ఆర్ జి ఎస్ ) నిధులతో పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించింది.నాణ్యత లోపంతో తూతూ మంత్రంగా తంతు ముగిస్తున్న ఎనర్జీఎస్ అధికారులకు గోకులాల విషయంలో ప్రభుత్వ నిర్ణయం నచ్చలేదో', ఏమోగానీ! సంబంధిత మండల ఏపీఓ పనులు ప్రారంభించలేదు. పక్క మండలాలైన రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాలలో గోకులాల పనులు పూర్తి చేశారు. ఇదేవిధంగా గతంలో కేంద్ర ప్రభుత్వం గోకులాలను కొయ్యూరు మండలానికి మంజూరు చేసింది. అప్పటిలోనూ సంబంధిత అధికారుల అశ్రద్ధ కారణంగా పనులు జరగలేదు. నిధులు వెనుదిరిగాయి. మరలా అదే పరిస్థితి ప్రస్తుత గోకులాల విషయంలో తలెత్తుతుందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనులు జరిగే విధంగా శ్రద్ధ వహించాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

## ఉమ్మలాడలో ఉచిత పశు వైద్య శిబిరం



**మునగపాక జనవరి 28 మేజర్ న్యూస్** మండలంలో ఉమ్మలాడ గ్రామంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నాగులపల్లి పశు వైద్యాధికారిని పద్మజ పాల్గొని గర్భ కోస వ్యాధులకు, ఎదకు రాని పశువులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, అలాగే ఉపాధి హామీ పథకంలో పశుగ్రాసం సాగుకు అవకాశం ఉందని దీనిని రైతులు వినియోగించుకోవాలని డాక్టర్ పద్మజ తెలిపారు, రైతులు సుమారు పది నుంచి 50 సెంట్ల వరకు పశు గ్రాసం పొందవచ్చు అన్నారు, దరఖాస్తులు సచివాలయంలోని అందుబాటులో ఉన్నాయని, దీనికి దరఖాస్తు పాటు, జాబ్ కార్డు, వన్ బి, ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకం, జిరాక్సు, తీసుకురావాలన్నారు, ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు మొల్లేటి నారాయణరావు, కూటమి నాయకులు సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, అనకాపల్లి ఆవకాల సంఘం వైస్ చైర్మన్ పల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన జాతీయ స్థాయి టెన్నికాయిట్ శిక్షణ శిబిరం.



**పలాస,జనవరి 28,మేజర్ న్యూస్.** పలాస క్రీడా మైదానంలో గత పది రోజులుగా జరిగిన టెన్నికాయిట్ జాతీయ శిక్షణ శిబిరం మంగళవారంతో నాటితో ముగిసింది.ఈ సందర్భంగా టెన్నికాయిట్ సంఘ జిల్లా అధ్యక్షుడు మల్లా సంతోష్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు వితరణగా అందించారు.ఈ కార్యక్రమంలో టెన్నికాయిట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పి.తవిటయ్య,సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.వి.జోగారావు,అథ్లెటిక్స్ సంఘ సాంకేతిక కమిటీ ఛైర్మన్ కె.హరిబాబు, వ్యాయామవిద్య ఉపాధ్యాయులు సీహెచ్.పద్మలోచనం,ఎస్.రామారావు, ఎస్.చంద్రశేఖర్,పి.గజేంద్ర,శిక్షకులు దామోదర్,దిలీప్,తారకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు

### -కిశోర బాలికల్లో రక్తహీనత నివారణపై అవగాహన డాక్టర్ జగన్మోహన్





**పార్వతీపురం,జనవరి28, మేజర్ న్యూస్ :** కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ,ఆరోగ్యం మెరుగుకై కృషి చేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన వైద్య బృందంతో కలిసి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆరోగ్య- అవగాహన సదస్సు నిర్వహించారు. త్వరలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్య రీత్యా ఇబ్బందులు ఎదుర్కొకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాటించాల్సిన అంశాలపై డాక్టర్ జగన్మోహన్ అవగాహన కల్పించారు. విద్యార్థులు రక్తహీనతకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, రక్తహీనత వల్ల అలసట,ఏకాగ్రత కోల్పోవడం తద్వారా చదువు పై ప్రభావం చూపుతుందన్నారు. శరీరానికి తగు పోషకాలు అందించే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని,ఆకుకూరలు,అందుబాటులో ఉండే పండ్లు మనకు అవసరమైన శక్తిని అందించి ఉత్తేజంగా ఉంచి ఏకాగ్రతకు తోడ్పడతాయని,ఎప్పటికప్పుడు నీరు త్రాగాలనీ,నిమ్మరసం లాంటి అందుబాటులో ఉండే ద్రావణాలు తీసుకోవడం వల్ల విటమిన్-సి రోగనిరోధకశక్తికి దోహద పడి, శరీరంలో ఐరన్ శోషణకు తోడ్పడుతుందన్నారు. సాధ్యమైనంతవరకు నూనె,క్రొవ్వు శాతం ఉన్న ఆహారం,ఫాస్ట్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలనీ వీటిద్వారా శరీరం త్వరగా అలసటకు గురవుతుందన్నారు.బాలికలు ప్రతీ రోజూ ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు. రుతుక్రమం సమస్యలు ఉంటే వెంటనే వైద్య సిబ్బంది తెలియ జేయాలన్నారు.చేతుల పరిశుభ్రత తప్పనిసరి అని హ్యాండ్ వాష్ పద్ధతులు వివరించారు. విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే వైద్య సిబ్బంది సత్వరమే స్పందించి తగు చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవిచంద్ర ,ప్రిన్సిపాల్ జె. రామారావు, లెక్చరర్ శ్రీనివాసరావు,ఆరోగ్య కార్యాలయ డెమో యోగీశ్వరరెడ్డి, ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,సూపర్వైజర్ పుష్ప,వైద్య సిబ్బంది నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మునగపాక మండల పరిషత్ సమావేశం

**మునగపాక జనవరి 28 మేజర్ న్యూస్** మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో 29 తేదీ బుధవారం జాను రెండు గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం ఉషారాణి తెలిపారు, మండల పరిషత్ అధ్యక్షురాలు మల్ల జయమ్మ అధ్యక్షతన జరుగు సమావేశానికి ఈ సమావేశంలో మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు హాజరుకావాలని తెలిపారు,



## తక్షణ సాయం అందించండి ప్రాణాలు కాపాడండి




పార్వతీపురం, జనవరి 28, మేజర్ న్యూస్ :

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు తక్షణ సాయం అందించి ప్రాణాలు కాపాడాలని జిల్లా రవాణాశాఖాదికారి టి దుర్గా ప్రసాద్ రెడ్డి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రైవేట్ ఆసుపత్రులు, జన కూడలి ప్రదేశాలలో గుడ్ సామారిటన్ (తక్షణ సహాయం అందించే దయార్థ హృదయులు) పోస్టర్లను అతికించి గోల్డెన్ అవర్ లపై అవగాహనా కల్పించారు. ప్రమాదం జరిగిన గంటలోగా క్షతగాత్రులను దగ్గర ఉండి ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడే నిజమైన హీరో అని అయన అభివర్ణించారు. గాయపడిన వారి పట్ల కరుణ, సాయం చేసే మానవత్వం ఉండాలని తెలిపారు. క్షతగాత్రులకు సాయం చేసిన వారికీ ప్రభుత్వం అయిదు వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్, జి.సత్యనారాయణ, యన్.రమేష్ కుమార్, బి. కాశిరాం నాయక్, ఎ.వర ప్రసాద్, (ఎం.వి.ఐ),రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు బహుకరణ.



పలాస,జనవరి 27,మేజర్ న్యూస్.

పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.సి ఆల్ ఇన్ వన్ గైడ్ పుస్తకాలు మంగళవారం బహూకరించారు. యూనిటీ ఫౌండేషన్ అధ్యక్షులు కిరణ్ శ్రీధర్ మాట్లాడుతూ..ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులందరూ మంచి మార్కులు తో ఉత్తీర్ణులవ్వాలని కోరారు. విద్యార్థులపై భారం పడకూడదని ఎస్.ఎస్.సి ఆల్ ఇన్ వన్ గైడ్ పుస్తకాలను వితరణ చేస్తున్నట్లు తెలిపారు.ఈ విద్యా సంవత్సరం ఫలితాల్లో మొదటి స్థానం పొందిన వారికి (స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్) ట్యాగ్ తో ట్రోఫీతో పాటు క్యాష్ ప్రైస్ ఉంటుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మౌళి,విక్కీ,హరీష్,పృద్వి ప్రధానోపాధ్యాయులు సుభాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

### -జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత





పార్వతీపురం, జనవరి 28, మేజర్ న్యూస్ :

జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత సంబంధిత అధికారులను కోరారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై డీఆర్ఓ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఇంటర్మీడియట్ విద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయ నవావేశమందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాలల్లో పరీక్షలు జరగనున్నాయని, 5,126 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు చెప్పారు. ప్రతీ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తుతో పాటు 144 సెక్షన్ అమలుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని, తిరిగి వారి ప్రాంతాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడపాలని, ప్రతీ కేంద్రం వద్ద ఏఎన్ఎంలను, మందులతో ప్రథమ చికిత్స శిబిరాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. తాగునీరు, పారిశుధ్యం ఏర్పాట్లను ప్రతి రోజూ పర్యవేక్షించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రారంభం నుంచి ముగిసేవరకు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం ఉండరాదని ఏపీఈపి డిసిఎల్ అధికారులను ఆదేశించారు. అధికారులకు అప్పగించిన విధులను అందరూ బాధ్యతతో నిర్వహించి, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి డి.మంజులవీణ మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుంచి జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటుచేశామని, జిల్లాలో ఎటువంటి సమస్యాత్మక, సునిసిత కేంద్రాలు లేవని ఆమె అన్నారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం మేనేజర్ డా.టి.జగన్మోహన రావు, మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు, ప్రత్యేక అధికారి వై.నాగేశ్వరరావు,సవరాపు రమణ, వి.హరగోపాల్, పి.శంకరరావు, బి.రాజేష్, విద్య, పంచాయతీ, ఏపీఈపిడిసిఎల్, ఆర్టీసీ, తపాలా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

## .జాలంపల్లి ఎస్సీ కాలనీలోజిల్లా పరిషత్ నిధులతో బోరు శంకుస్థాపన చేసిన సర్పంచ్ దారా మల్లేశ్వర చిన్ని.



వి మాడుగుల మేజర్ న్యూస్

జడ్పీ నిధులతో జాలంపల్లి ఎస్సీ కాలనీలో వాటర్ కి ఇబ్బంది పడటంతో ఈ కష్టాలను గమనించి సర్పంచ్ చిన్ని వెంటనే జడ్పీ నిధులతో జడ్పిటిసి తో ఈ నిధులు మంజూరు చే యిచి ఆయన ఎంతో కష్టపడి కాలనీ వాసులు ఇబ్బందులు చూసి ఆయన బోర్ ని వెంటనే శంకుస్థాపన చేశారు ఈ బోరు ను కాలనీవాసులు ఎంతో ఆనందంతో ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు ఈ ఈ బోరేయడం వల్ల మాకు ఎన్నో కష్టాలు తీరేయని సర్పంచ్ కి రుణపడి ఉంటామని కాలనీ వాసులు అన్నారు కార్యక్రమంలో సర్పంచ్ గ ను తూరు దారా మల్లేశ్వరి చిన్ని పల్లా పెంటయ్య నాయుడు ఎస్సీ కాలనీ నాయకులు మారిటి రాజాబాబు డొంక నాగప్రసాద్ పెట్టా అప్పారావు రేగుల రాజు రేగుల కొండబాబు రేగుల చినరాజు మల్లారపు తాతబాబు మల్లారపు మోహన్ రావు కోడూరు శివ పెట్టా నవీన్ కుమార్ కొంతమంది పాల్గొన్నారు

## మూడు సెంట్లు స్థలం, ఐదు లక్షల రూపాయలు నిర్మాణానికి ఇవ్వాలి




పార్వతీపురం, జనవరి 28, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ కార్యదర్శి కూరంగి మన్మధరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయనతో పాటు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఈవి నాయుడు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సె%శీ%ట్లు పట్టణాలలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణానికి దూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించడం వలన చాలామంది పేదలు స్థలాల పట్ల శ్రద్ధ చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ, ఖాతరు చేయకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళిందని కాకి లెక్కలతో 32 లక్షలు మందికి పట్టాలిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖం చూపలేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000 మాత్రమే ప్రకటించారని, ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి కావడం లేదని పేదలు ఎవరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదని వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందని ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయినప్పటికీ, సిమెంటు ఇటుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగాయి కాబట్టి రూ.5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణం నకు సహాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదల ఇల్లు నిర్మాణానికి సిమెంటు, ఇసుక, ఇనుము, కంకర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సిపిఐ పార్వతీపురం పట్టణ కార్యదర్శిగా సింహాద్రి దుర్గారావును నియమిస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, నియోజకవర్గ కార్యదర్శి ఈవి నాయుడులు ప్రకటన చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరంగి గోపినాయుడు, రాంబాబు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## నూకరాయి తోటలో ఉపాధి పనులు ప్రాంభం.

కొయ్యూరు : జనవరి 28 మేజర్ న్యూస్ :



అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్ళ పంచాయతీ నూకరాయితొట లో ఉపాధి పనులు మొదలయ్యాయి. అధికారులు, ప్రభుత్వం ఉపాధి పని కల్పించడం వలన మా ప్రాంతం నుంచి వలసలు ఆగాయని, ఈ పనుల ద్వారా ఇక్కడి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకోడానికి అవకాశం కలిగిందని గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగేఉపాధి పని కల్పిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఉపాధి పనులను నిత్యం కల్పించి మా ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచాలని ఈ ప్రాంత గిరిజనులు అధికారుల ను కోరుతున్నారు.

## తాళబద్ర రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలి.

### -కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కోరిన ఉద్దాన ప్రాంత ప్రజలు.

పలాస,జనవరి 28,మేజర్ న్యూస్.



పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ వరిధిలోగల తాళబద్ర రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలని ఉద్దాన ప్రాంత ప్రజలు కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరారు.ఈ మేరకు మంగళవారం వారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు వినతి పత్రాన్ని అందజేసారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉద్దాన ప్రాంత ప్రజలు వివిధ పనులతో పలాస మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తాళభద్ర రైల్వే గేటు దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని వివరించారు.ప్రధానంగా ఉద్దానం లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులు,ప్రసవం సమయంలో గర్భిణీలు, గుండె సంబంధిత వ్యాధితో వృద్ధులు ఆసుపత్రులకు తీసుకు వెళ్లే సమయంలో రైల్వే గేటు వేసి ఉండటం వల్ల రోగులు ప్రాణాపాయ స్థితిలోకి చేరుకునే సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అనేకమంది తాళభద్ర రైల్వే గేటు వద్ద ప్రాణాలు విడిచిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. కనుక ఉద్దాన ప్రాంత ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకొని రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణం చేపట్టాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కోరారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో బి శశిభూషణ్,శ్రీనివాస్, ఆర్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## నాకు వితంతు పెన్షన్ ఇప్పించండి

మునగపాక జనవరి 28



మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో సోమ వారం ఉమ్మలాడ గ్రామానికి చెందిన మొల్లేటి దేవి నా భర్త మొల్లేటి కాసుబాబు చనిపోయి సంవత్సరం ఆరు మాసాలు అయినది, ఇప్పటివరకు కూడా వితంతువు పెన్షన్ మంజూరు చేయలేదని ఎంపీడీవో ఎం ఉషారాణి కు తన సమస్యను ఫిర్యాదు రూపంలో అందజేసింది, సచివాలయం చుట్టూ సంవత్సరం ఆరు నెలల నుంచి, గత ప్రభుత్వంలోనూ,ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం లోను వితంతు పెన్షన్కు దరఖాస్తు పెట్టిన పట్టించుకున్న నాధుడు కరువెయ్యడని, నా భర్త చనిపోయిన మరణ ధ్రువీకరణ పత్రం కూడా తీసుకొని, దరఖాస్తు చేసిన పెన్షన్ రాలేదని మొల్లేటి దేవి ఆవేదన తెలిపింది, ఇప్పటికైనా స్పందించి నాకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని పిజిఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసింది, వెంటనే ఈ సమస్యపై ఎంపీడీవో స్పందించి సచివాలయ అధికారికి ఫోన్ చేసి దీనిపై నివేదిక తయారుచేసి,ఎందుకు రాలేదు కారణాలు తెలపాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో ఈవో ఆర్ డి ఎం సోమరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ప్రథమ చికిత్స పై అవగాహన.

పలాస,జనవరి 28,మేజర్ న్యూస్.



పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం శాఖ వారు సీపీఆర్,ప్రథమ చికిత్సలపై మంగళవారం అవగాహన కల్పించారు. సీపీఆర్ అంటే కార్డియోపల్మోనరీ రిససిటేషన్,గుండె ఆగిపోయినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు,వ్యక్తికి సీపీఆర్ చేయడం ద్వారా ఎలా ప్రాణాన్ని కాపాడవచ్చో తెలిపారుఅలాగే ప్రమాదాలు జరిగినప్పుడు,ఎముకలు విరిగినప్పుడు ట్రాయాంగిల్ బ్యాండెజ్ ద్వారా ఎలా కట్టుకట్టాలో తదితర ప్రథమచికిత్స విధానాలు కోసం రెడ్ క్రాస్ సభ్యులు సత్యన్నారాయణ, చైతన్య విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు,జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ నోడల్ అధికారి కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు,సుధాకుమారి, పద్మలోచనం,జనార్ధన రావు,పద్మ, శివప్రసాద్,యామిని,కిషోర్,రజని కుమారి,జ్యోతమ్మ,అరుణకుమారి,క్రిష్ణవేణి,చిన్నారావు,లక్ష్మి భాయి, విష్ణాచారి,మధుసూదన్,రవితేజ, కోటేశ్వరరావు,తులసీరాణి తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ అండ్ నాతవరం మండలాలకు శెట్టి బలిజ కులస్తులకుఒక మద్యం షాపు

గొలుగొండ మండలం జనవరి 28 మేజర్ న్యూస్



గొలుగొండ మండలం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సి ఐ వి రామకృష్ణ ఈ సర్కిల్ పరిధిలో శెట్టిబలిజ కులస్తులు కు నాతవరం గొలుగొండ ఈ రెండు మండలాలకు సంబంధించి ఒక మద్యం షాపు ప్రభుత్వం వారు కేటాయించిందని తెలిపారు కావున శెట్టిబలిజ కులస్తులు ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటలు లోపు ఆన్లైన్ ద్వారా గాని లేదా గొలుగొండ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ కార్యాలయంలో నేరుగా కానీ దరఖాస్తు అందజేయాలని దరఖాస్తు చేసుకునేవారు అనకాపల్లి జిల్లా కి చెందిన శెట్టి బలిజి కులస్తులు మాత్రమే తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రం నివాస ధ్రువీకరణ పత్రం దరఖాస్తు ఫారం తో పై నివాస దృపత్రం కుల దృక్పత్రం అందజేయాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ సిఐ వి రామకృష్ణ తెలిపారు

## పప్పు చెట్టుపాలెంశరవేగంగా పంచాయతీలో సిసి రోడ్డుల నిర్మాణ పనులులి

గొలుగొండ మండలం జనవరి 28 మేజర్ న్యూస్



గొలుగొండ మండలంలో పప్పు శెట్టి పాలెం పంచాయతీ లోతెలుగు దేశం పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేసిన ఉప సర్పంచ్ వరహాలు బాబుగొలుగొండ మండలం పప్పుశెట్టి పంచాయతీ లో కూటమి ప్రభుత్వం నాయకులు దయవల్ల కొత్త సిసి రోడ్డులు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి...ఇప్పటికే జానకిరాంపురం నరసింగపల్లి గ్రామంలో సి సి రోడ్డు పనులు పూర్తికాగా, మంగళవారం ఉదయం నుంచి పప్పుశెట్టిపాలెం ఎస్ సి కాలనీ ఐదో వార్డ్ లో బిజా రాజు ఇంటి సమీపంలో కొత్త రోడ్డుకు నిర్మాణ పనులు ప్రారంభించారు.... ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాకిరెడ్డి వరహాలు బాబు పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గం ఏర్పడి సుమారు నాలుగు సంవత్సరాలు కాలంలో ఒక సిసి రోడ్డు వేసిన సందర్భం లేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సిసి రోడ్లు వేయడం పై హర్షం వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు బెల్లపు కొండలరావు, మాజీ సర్పంచ్ వార్డు నెంబర్ గొట్టేటి రాజబాబు , ఎస్ టి సెల్ నాయకులు దట్టెం రమణ , గోకేటి అప్పలరాజు ( కడ్డి) పొట్ల శీను, రాయిపురెడ్డి నాని బాబు, హరేష్ ,స్కూల్ కమిటీ చైర్మన్ గోవింద పలువురు పాల్గొన్నారు....

## 30న కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలుకుదాం : కేఎన్ఆర్

గాజువాక, మేజర్ న్యూస్



విశాఖ ఉక్కు కర్మాగార పునరుద్ధరణ ప్యాకేజీ 11440 కోట్లు నిధులు కేటాయించి మొదటి సారి విశాఖ వస్తున్న కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి, సహాయమంత్రి శ్రీనువాసవర్మలకి 30 వ తేదీ ఉదయం 8 గంటలకు విశాఖ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలకాలని గాజువాక నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కోరారు. జిల్లా అధ్యక్షులు పరశురాం రాజు అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో సన్నాహ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూటమి ప్రభుత్వం 1333 కోట్లు , ప్రస్తుతం 11440 కోట్లు ప్యాకేజీకి ఇచ్చి ఉక్కు పరిశ్రమ టన్ను ఆదుకుందని అన్నారు. వెయ్యి బైకులు 500 కార్లతో స్వాగతం పలుకుతూ , విమానాశ్రయం నుండి ర్యాలీగా బయలుదేరి పాతగాజువాక, కూర్మన్నపాలెం మీదుగా మెయిన్ గేట్ వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, గూటూరు శంకరావు,నాగేశ్వరరావు, జిసి నాయుడు,రంగనాయకులు,మనోహర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

అక్కయ్యపాలెం జనవరి 28 మేజర్ న్యూస్



మంగళవారం విజయవాడ ఉండవల్లి ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన బిజెపి ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ శ్రీ పీ. విష్ణుకుమార్ రాజు . ఇందులో భాగంగా విశాఖపట్నంలో పలు సమస్యలను సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## శాంతిభద్రతల కాపాడటమే ప్రధమ కర్తవ్యం

### - న్యూపోర్ట్ సీఐ కామేశ్వరరావు



గాజువాక, మేజర్ న్యూస్

న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల ప్రజల శాంతిభద్రతలం కాపాడటమే మొదటి కర్తవ్యంగా పనిచేస్తానని సీఐ కామేశ్వర రావు అన్నారు. మంగళవారం గ్రామాల పర్యటనలో భాగంగా పెంటమాంబ ఆలయ సముదాయన్ని సందర్శించారు.శ్రీ పెంటమాంబ అమ్మవారి చరిత్ర, పండుగలు విశేషాలు ఆలయ కమిటి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు,పూజలు బాగా జరిగేలా చూడాలన్నారు.ఆలయ పరిసరాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ పరంగా అన్ని వేళల అందుబాటులో ఉంటామని ఈ సందర్బంగా తెలిపారు. ఈ సందర్బంగా పెంటమాంబ ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మవారి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం సీఐ కామేశ్వర రావుతో పాటు, ట్రాఫిక్ ఎస్ఐ గణపతి, ఏ ఎస్ ఐ ఉమా మహేశ్వర రావులను ఆలయ కమిటీ ప్రతినిధులు గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి రమణారెడ్డి, గోందేశీ సత్య రావు, గోందేశీ అప్పలరెడ్డి, యేల్లేటి శ్రీనివాసరావు, గంట్యాడ పైడిరాజు, పిట్ట కుంచరావు, ముద్దుర్తి శ్రీరామమూర్తిలు దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా గ్రామ పెద్దలు మాట్లాడుతు ఈ సంవత్సరం ఉగాది నుంచి ప్రారంభం అయ్యే పెంటమాంబ పండుగ, కుంచ మాంబ పండుగ, ఘటాలు ఉత్సవాలు ఘనంగా జరుపుకొనేందుకు పోలీస్ పరంగా సహాయ సహకారాలు అందించాలని సీఐ కామేశ్వర రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సుబ్రహ్మణ్యం శర్మ తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు మద్యం దుకాణాలకు ప్రకటన

**చీపురుపల్లి జనవరి 28 మేజర్ న్యూస్:**



చీపురుపల్లి ఎక్సైజ్ శాఖ పరిధిలో కల్లు గీత సామాజిక వర్గానికి రెండు మద్యం దుకాణాలు ప్రభుత్వం మంజూరు చేసినట్టు ఎక్సైజ్ సి ఐ సీహెచ్ చక్రవర్తి చెప్పారు. తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం కల్లుగీత కార్మికులకు రిజర్వ్ చేసి ఉన్న మద్యం దుకాణాలకు గరివిడి మండలంలో శ్రీశైన ఉప కులం వారికి, మెరకముడిదాం మండలంలో యాత ఉప కులం వారికి షాపులు కేటాయింపు జరిగిందన్నారు. ఔత్సాహికులు సదరు డ్రా నందు పాల్గొనేందుకు దరఖాస్తు రుసుము రూ. రెండు లక్షలు చెల్లించడంతో పాటు మొదటి సంవత్సరం లైసెన్స్ ఫీజు రూ. 21,66,667, రెండవ సంవత్సరం రూ. 35,75,000 లు లైసెన్స్ ఫీజు ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. సదరు మద్యం షాపుల కొరకు దరఖాస్తులు ఫిబ్రవరి 5 లోగా అందజేయాలని ఆయన సూచించారు. ఏడవ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రా తీయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా కల్లు గీత సామాజిక వర్గానికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు

## పిఎంఏవై ఇళ్లు మంజూరుకు 1275 దరఖాస్తులు

### -హౌసింగ్ ఏఈ అఖిల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కరరావులు...

### -ఇల్లు మంజూరుకు ఆన్ లైన్ లో అందిన దరఖాస్తులు

### -అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు ఏఈ అఖిల్ నాయుడు



**గరుగుబిల్లి, జనవరి 28, మేజర్ న్యూస్:**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ఇళ్ళు మంజూరు నిమిత్తం 1275 మంది దరఖాస్తులు ఆన్ లైన్ లో వచ్చా యని మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వంగపండు అఖిల్ నాయుడు తెలిపారు. మండ ల కేంద్రంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో మంగళవారం వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావుతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడా రు. ఇల్లు మంజూరుకు సంబంధించి ఆన్ లైన్ లో వచ్చిన 1275 దరఖా స్తులను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో అర్హులైన వారికి ఇల్లు మంజూరు నిమిత్తం కేంద్ర పట్టణ వ్యవహారాలు మరియు గృహ నిర్మాణ విభాగం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఏఈ అఖిల్ నాయుడు తెలియజేశారు. ఇల్లు మంజూరుకు సంబంధించి సచివాలయంలో అవ సరమైన ధృవీకరణ పత్రాలతో రిజి స్ట్రేషన్ చేయించుకోవడం జరిగింద ని పేర్కొన్నారు.ఈసమావేశంలో మం డల గృహ నిర్మాణశాఖ వర్క్ఇన్స్పె క్టర్ మరిశర్ల భాస్కరరావు వున్నారు.

## భూదాతల ఆందోళనకు సిపిఎం మద్దతు.



**దుంబ్రిగుడ, జనవరి 28 మేజర్ న్యూస్:-**

స్థానిక మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణాలకు భూములు దానం చేసిన భూదాతలకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ ప్రారంభించిన ఆందోళన మంగళవారం ఆరవ రోజుకు చేరుకుంది మంగళవారం ఆరవ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా స్థానిక సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్పీ పోతురాజు,జిల్లా కమిటీ సభ్యుడు టి సూర్యనారాయణ పాల్గొని మంగళవారం దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపి మద్దతు పలికారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి భూములు తీసుకొని ఇప్పటివరకు ఉద్యోగాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదు అన్నారు. తక్షణమే భూపాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేపడుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో భూ బాధితుల కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎల్డీ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఏర్పాటు.



**అనకాపల్లి, జనవరి 28, మేజర్ న్యూస్:**

అనకాపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని పీహెచ్సీలలో పనిచేస్తున్న ఉమ్మడి జిల్లాల ఎల్డి కంప్యూటర్స్ ఆపరేటర్లు 22 మంది కొత్తగా నియమితులైన డీఎం అండ్ హెచ్ఓ పీ రవికుమార్ ని మంగళవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఆనంతరం జిల్లా లోని ఎల్డీ కంప్యూటర్స్ ఒప్పరేటర్స్ అందరూ కలిసి ఒక సంఘంగా, అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా ప్రసిడెంట్ గా ఎస్ లక్ష్మి నారాయణ, సెక్రటరీగా జేవీ శేఖర్, వైస్ ప్రెసిడెంట్ గా కేవీ పద్మావతి, ట్రేజరర్ గా పీ జనార్దన్ తదితరులు ఎన్నుకున్నామన్నారు

## కొర్రాలో పశు వైద్య శిబిరం.



**దుంబ్రిగుడ, జనవరి 28 మేజర్ న్యూస్:-**

మండలంలోని కోర్ర పంచాయతీలో పశువైద్య శాఖ ఆధ్వర్యాన మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులు, మేకలు, గొర్రెలకు డి వార్మింగ్ మందులను వేశారు. అనంతరం పశు వైద్యాధికారిని రాజశ్రీ మాట్లాడుతూ వాతావరణంలో కలుగుతున్న మార్పుల కనుగుణంగా మూగజీవులకు కూడా ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లు , డి వార్మింగ్ మందులను వేస్తుండాలని, దానివల్ల మూగ జీవులకు వ్యాధులు సోకే అవకాశం తక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ సర్పంచ్ అర్జున్ ,ఎంపీటీసీ విజయలక్ష్మి, వైసిపి నాయకులు చిరంజీవి వెటర్నరీ అసిస్టెంట్ ఎస్ సుబ్బారావు,, ఏ హెచ్ ఏ లు జానకి, దివ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం. గుమ్మలక్ష్మీపురం,



**జనవరి 28 (మేజర్ న్యూస్).**

పాఠశాలల్లో విద్యను అభిశిస్తున్న విద్యార్థినిలు సమాజంలో తల ఎత్తుకొని తిరిగేటట్లు క్రమశిక్షణతో ఉండాలని ఎల్విన్ పేట సచివాలయ మహిళా పోలీసు ఎన్.పార్వతి అన్నారు. మంగళవారం స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులతో గుడ్ టచ్, బాడ్ టచ్ ల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో ఎక్కడైనా విద్యార్థినిలు యువతలపై జరగరాని సంఘటన లుఏమైనా జరిగితే తక్షణమే అందుబాటులో ఉన్న పోలీసు స్టేషన్ లో గాని మహిళ పోలీస్ లను గాని సంప్రదించాలని అన్నారు. పాఠశాలలకు గాని, కళాశాలలకు గాని వెళ్లేటప్పుడు అమ్మాయిలు తగు జాగ్రత్తలతో వెళ్లాలని సూచించారు. అమ్మాయిలు పై అఘాయిత్యాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తుగా కరాటే గాని, కుంగ్ ఫు గాని ఇతర ఏదైనా కర్ర సాము లాంటి వాటిని ఏమైనా నేర్చుకుంటే అకృత్యాయాలకు పాల్పడే అబ్బాయిలపై తిరుగుబాటు చేయవచ్చునని అన్నారు. లేదంటే సమాజంలో అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగేందుకు వీలు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వీర్ సింగ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పీహెచ్ సి ని తనిఖీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర డైరెక్టర్.

**దుంబ్రిగుడ, జనవరి 28, మేజర్ న్యూస్:-**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర డైరెక్టర్ పద్మావతి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్ సి పనితీరును అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఆ తర్వాత ల్యాబ్ ను, మందుల గదులను, గర్భిణి ప్రసవాల వార్డులను, బర్త్ వెయిటింగ్ హోమ్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణి లు, బాలింతలు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకుని ఉపయోగించుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రసవాలు జరగకుండా పీహెచ్సీ లోనే ప్రసవాలు జరిగే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి జమల్ బాషా, జిల్లా వైద్యశాఖ అధికారులు, స్థానిక వైద్యాధికారి పి రాంబాబు, అంబికా రమణి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు వినియోగించుకోవాలి.

### -మల్లుగూడ గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఏడి నిర్మల జ్యోతి.

**గుమ్మలక్ష్మీపురం,జనవరి28(మేజర్ న్యూస్).**



గుమ్మలక్ష్మీపురం మండలం, మల్లు గూడ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కురుపాం వ్యవసాయ శాఖ ఏ.నిర్మల జ్యోతి పాల్గొని రైతును ఉద్దేశించి మాట్లాడారు. మండలంలో ఉన్న రైతులు ఆర్థికంగా నిలదొక్కకున్నందుకు ప్రభుత్వం సబ్సిడీతో నూర్పిడి యంత్రాలు, పిండి మిల్లులు సబ్సిడీ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నూర్పిడి యంత్రం ఎస్సీ ఎస్టీ రైతులకు లక్ష రూపాయలు సబ్సిడీ, పిండిమిల్లుకు 15వేలు సబ్సిడీ ఉందన్నారు. అలాగా ప్రధానమంత్రి కిసాన్ అర్హత కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ పథకాలను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్. ప్రసాద్, వ్యవసాయ శాఖ సహాయకుడు బి.దినేష్, రైతులు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు ఈ కె.వైసీ చేయించుకోండి

గొలుగొండ మండలం జనవరి 28 మేజర్ న్యూసు



గొలుగొండ మండలంలో గల కో-ఆపరేటరీ సభ్యులు సభ్యులు త్వరగా తిన ఈ కె.వైసీ చేయించుకోవాలని అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ సొసైటీ ఇన్చార్జి డి శ్రీనివాసరావు తెలిపారు మండల కేంద్రంలో ని చోద్యం సొసైటీలో రికార్డును పరిశీలించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూగొలుగొండ మండలంలోచోద్యం సొసైటీలో 26 26 మంది సొసైటీ సభ్యులు చీడి గుమ్మల సొసైటీలో సుమారు 600 మంది సభ్యులుగా ఉన్నారు సొసైటీ రుణాలు ప్రభుత్వ రాయితీలు కోసం సొసైటీసభ్యులందరూ తప్పనిసరిగా ఈ కె.వైసీ సరి చేసుకోవాలని డి శ్రీనివాసరావు తెలిపారు

## శ్రీముఖలింగం సర్పంచ్ ఆధ్వర్యంలో సిసి రోడ్లు..



**జలుమూరు జనవరి 28 మేజర్ న్యూస్:**

మండలంలోని శ్రీముఖలింగం లోని ఎన్టీఆర్ ఘాటు వద్ద నుండి ఒరియా వీధి వరకు రోడ్ల నిర్మాణము సర్పంచ్ తమ్మన్నగారి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉపాధి హామీ నిధులు 50 లక్షలు మంజూరైనట్లు ఆయనతెలిపారు. త్వరితముగా రోడ్డు పనులు నిర్వహించడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## అభయాంజనేయ స్వామి 18 వ వార్షికోత్సవం

**ఆనందపురం జనవరి 28 మేజర్ న్యూస్**



ఆనందపురం మండలం లోడగలవాని పాలెం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 18 వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించబడతాయని ధర్మకర్త అయినటువంటి బమ్మిడి ఉమా సూర్యనారాయణ తెలియజేశారు బుధవారం ఉదయం నుంచి సుప్రభాత సేవ, గణపతి పూజ, శిరిడి సాయి సహిత అభయాంజనేయ స్వామి పంచామృత అభిషేకాలు, హోమాలు మొదలగు పూజా కార్యక్రమాలు జరుగుతాయని అలాగే బుధవారం ఆలయం వద్ద భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా భక్తులందరూ విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తెలిపారు.

## రాజుపాలెంలో రథ సప్తమి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి28, మేజర్ న్యూస్:**



వచ్చే నెల 4వ తారీకు జరగబోయే రథసప్తమి ఉత్సవాలలో భాగంగా అనకాపల్లి మండలం రాజుపాలెం గ్రామంలో ఉన్న సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో ప్రభుత్వ అధికారులతో కలిసి ఏర్పాటులను పర్యవేక్షించిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ . ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత కృష్ణ దేవి పేట మాజీ సర్పంచ్ మృతి

**గొలుగొండ మండలం జనవరి 28 మేజర్ న్యూస్**



గొలుగొండ మండలంలో పాత కృష్ణ దేవి పేట మాజీ సర్పంచ్ పందిరి అప్పారావు 80 మృతి చెందారు గతకొంతకాలంగా ఆయన అనా రోగ్యం తో బాధపడుతున్నారు ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు పందిరి అప్పారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా నాలుగు ద పాలు గ్రామ సర్పంచ్ గా గ్రామమునకు ఎనలేని సేవ చేశారు ప్రస్తుతం ఆయన పెద్ద కుమారుడుఫ పందిరి సత్యం నాయుడు పాత కృష్ణా దేవి పేటకి సర్పంచిగా ఉన్నారు పందిర అప్పారావు మృతి పట్ల గ్రామ పెద్దలు పార్టీ నాయకులు సంతాపం తెలిపారు

## పోలమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

### - ఆలయ అర్చకులు భైరవ బొట్ల రమేష్ శర్మ

**అరిలోవ, జనవరి 27, మేజర్ న్యూస్**



జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు భైరవ బోట్ల రమేష్ శర్మ స్వామి వేదమంత్రాల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పాల్గొని గోత్ర నామాలతో అభిషేకములు, కుంకుమ పూజలు చేయించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. బుధవారం హోమంలో పాల్గొనాలనుకునేవారు ఆలయ అర్చకులు రమేష్ శర్మ సెల్ నెంబర్ 9000152001 ను సంప్రదించాలని కోరారు.

## 30, 31 తేదీల్లో విశాఖలో సిపిఐ జాతీయ కార్యవర్గ సమావేశాలులి

### -విజయసాయిరెడ్డి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

### -మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి



**విశాఖపట్నం జనవరి 28, మేజర్ న్యూస్ :**

రాజకీయాలను వదిలేసినంత మాత్రాన మాజీ ఎంపి విజయసాయి రెడ్డి చేసిన అక్రమాలు మాయం అవ్వపని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి స్పష్టం చేశారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను అడ్డం పెట్టుకొని విజయసాయి రెడ్డి చేసిన అడ్డుగోలు వ్యవహారాలు అన్నిటిపై హైకోర్టు సిటింగు జడ్జి నేత్రత్వంలో విచారణ జరపాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.మంగళవారం నగరంలో అల్లిపురంలోని సిపిఐ జిల్లా కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యనారాయణ మూర్తి మాట్లాడారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని విజయసాయి రెడ్డి చేసిన అక్రమాలు, ఆగడాల కారణంగా విశాఖ నగరం బ్రాండ్ ఇమేజి మసక బారిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రతిపక్షంలో ఉండాగా విజయసాయి రెడ్డి అక్రమాలపై సుప్రీంకోర్టుకు లేఖ రూపంలో ఫిర్యాదు చేశారని, ఇపుడు అధి

# క్రమశిక్షణ, సమయపాలన చాలా ముఖ్యం

## -డైట్ అధ్యాపకుడు సారిపల్లి త్రినాధరావు

**తగరపువలస, జనవరి 28, మేజర్ న్యూస్ :**



స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లా మెట్టను , జేవీ అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాలను భీమునిపట్నం డైట్ సీనియర్ అధ్యాపకుడు సరిపల్లి త్రినాధరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఛాత్రోపాధ్యాయుల బోధన ను పరిశీలించారు. విద్యార్థులకు బోధించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలియజేశారు. ఛాత్రోపాధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఛాత్రోపాధ్యాయులు తయారుచేసిన బోధనాభ్యసన సామాగ్రిని ప్రదర్శింప చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఆయా పాఠశాలల రికార్డులు ,రిజిస్టర్లు పరిశీలించారు. ఉపాధ్యాయుల డైరీలు, పాఠ్య ప్రణాళికలు, టీచింగ్ నోట్స్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి సమాధానాలు రాబట్టారు. పాఠశాల పట్ల ఉపాధ్యాయులు కనబరుస్తున్న అంకిత భావాన్ని ప్రశంసించారు. తరళ్ బోధనను పరిశీలించి సూచన చేశారు. వాటి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, జి.వెంకటలక్ష్మి , ఉపాధ్యాయులు రమేష్, రాంబాబు, మల్లిక, సంజీవి, ఛాత్రోపాధ్యాయులు రాహేలు, కృష్ణవేణి, స్రవంతి, ప్రేమ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల విశాఖ జిల్లా సంఘానికి అధ్యక్షునిగా డాక్టర్ విష్ణుమూర్తి



భీమునిపట్నం, జనవరి 28, మేజర్ న్యూస్ :

డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్దిలపాలెం లో నిర్వహించిన ఎన్నికలలో డాక్టర్ చీడి విష్ణుమూర్తిని జిల్లా అధ్యక్షునిగా అధ్యాపకులు ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఎన్నికల పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఎం వి రామకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సబ్బవరం, గణిత శాస్త్ర అధ్యాపకులు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ చీడి విష్ణుమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీమునిపట్నం లో వైస్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈయన గత మూడు పర్యాయాలు గెజిటెడ్ అధ్యాపకుల సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం విశేషం.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రోనంకి మంజుల, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు ఆయన ను అభినందించారు.

# పేదలపాలిట కల్పతెరువు అన్నక్యాంటీన్.



## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, జనవరి 28, మేజర్ న్యూస్ :**

పేదప్రజల ఆకలి తీర్చడం కోసం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా నడుస్తున్నాయని, ప్రజల స్పందన కూడా బ్రహ్మాండంగా ఉందని భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.మంగళవారం భీమిలి జోన్ 3వ డివిజన్లో ఉన్న అన్న క్యాంటీన్ ను గంటా నూకరాజు పరిశీలించి సహచరులతో కలసి భోజనం చేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భోజనం మంచి రుచిగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ ఆలోచనతో అయితే అన్న క్యాంటీన్ లు పెట్టారో అది విజయవంతం అయిందని చెప్పవచ్చని అన్నారు. పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి భోజనం 5 రూపాయలకే అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నాసరే పేద ప్రజల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీ పడటం లేదని అన్నారు. అన్న క్యాంటీన్ నిర్వాహకులు కూడా సమయపాలన పాటిస్తూ వచ్చిన వారిని మంచిగా ఆధరిస్తున్నారని గంటా నూకరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, జలగడుగుల మురళి, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, గండిబోయిన పోలిరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవంతిలో ఫిబ్రవరి 2 న " ప్రగ్యాన్ 2కె25 " పోలీ ఫెస్ట్



**తగరపువలస, జనవరి 28, మేజర్ న్యూస్ :**

అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస క్యాంపస్లో " ప్రగ్యాన్ 2కె25 " పోలీ ఫెస్ట్ కార్యక్రమమును ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించడం జరుగుతుందని అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాలిటెక్నిక్ ఫెస్ట్ పోస్టర్ ను విడుదల చేసినారు. ఈ ఉత్సవానికి వివిధ కళాశాలలు నుండి విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలపైన నైపుణ్యం, భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేయనున్నారు, అలాగే మారుతున్న పరిస్థితులనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు ఈ సాంకేతిక ఉత్సవములో ఉపదేశిస్తారు. ఈ సాంకేతిక ఉత్సవంలో ఓపెన్ హౌస్, ప్రాజెక్ట్ ఎక్స్పో మరియు మోడల్ పోలిసెట్ ఎగ్జామ్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రములను అవంతి కళాశాలల చైర్మన్ శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు అందచేస్తారు. గ్రామీణ ప్రాంతములో వున్న పేద విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని హితావు పలికారు.

# తాటితూరు లో పొలం పిలుస్తుంది కార్యక్రమం





**భీమునిపట్నం, జనవరి 28, మేజర్ న్యూస్ :**

భీమిలి మండలం, తాటితూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి. విజయ ప్రసాద్ ,మండల వ్యవసాయాధికారి శివకోమలి హాజరయి , ప్రస్తుతం గ్రామంలో ఈ సీజన్లో మొక్కజొన్న, రాగి, నువ్వులు, వరి పంట సాగు చేస్తున్నట్లుగాను, మొక్కజొన్న పంట లో అక్కడక్కడా కత్తెర పురుగు ఉన్నట్లు గుర్తించి ,పురుగు తొలిదశలో ఉంటే 5శాతం వేపగింజల కషాయం లేదా వేప నూనె 1500 పి పి ఏం 5 మిల్లీ లీటరు 1 లీటరు చొప్పున నీటిలో కలిపి పిచికారి చేయాలని, పురుగు తొలి దశలో ఉన్నప్పుడు ఉధృతి తక్కువగా ఉన్నట్లయితే క్లోరోపైరీఫాస్ 2.5 మి . లీ. లేదా క్వినాల్ ఫాస్ 2 మి . లీ. లీటర్ నీటికి చొప్పున కలిపి మొవ్వులలో పిచికారి చేయాలనీ తెలిపిరి. అనంతరం రైతులకు వై ఎల్ ఏం-66 రకం నువ్వులు విత్తనాలు ను జాతీయ ఆహారభద్రత పథకం లో భాగంగా 50% సబ్సిడీలో అందించడం జరిగింది.తదుపరి పొలంలో రైతులకు మొబైల్ లో ఎన్. పి ఎస్ ఎస్ అనే ఏ పి పి ఇన్స్టాల్ చేసుకొని దాని ద్వారా తెగుళ్ల ను పురుగులు గుర్తించి సలహాలు ను తెలుసుకోవటం ఎలాగో చేసి చూపించటం జరిగింది.వీరితో పాటు రైతుసేవ కేంద్రం సిబ్బంది వాసంతి,రమేష్, హరీష్ ,రమేష్, కృపామణి పాల్గొన్నారు

# అవార్డులు బాధ్యతలు పెంచుతాయి.



**పద్మనాభం, జనవరి 28,మేజర్ న్యూస్ :**

భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పద్మనాభ మండలం తహశీల్దార్ శ్రీ కాకర ఆనందరావు కి విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ హరేంద్ర ప్రసాద్ ఉత్తమ అధికారిగా మెరిట్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పద్మనాభ మండలం అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కాకర ఆనందరావుకి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తహశీల్దార్ గారికి గణతంత్ర పురస్కారము లభించటం ఆనందదాయకమని, పని పట్ల అంకితభావము కనపరిచిన వారికి పురస్కారమందటము సంతోషమన్నారు. శ్రీ రూపాకుల రవికుమార్ ప్రసంగిస్తూ అవార్డులు బాధ్యతలు పెంచుతాయని,కార్య దక్షత కలవారిని వరిస్తాయని, ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పని చేయు ప్రతి అధికారికి అనతి కాలంలో ఉన్నత పదవులు లభిస్తాయని, ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ అప్పారావు,రెడ్డిపల్లి శ్రీనివాసరావు,పాలూరి కృష్ణారావు, మత్స సోమేశ్వరరావు, సిరపురపు వెంకటరావు, మరగడ గౌరీ రెడ్డి, కంటుబోతు సత్యవతి, గద్దె అప్పలనాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు

# జీవో నెంబర్ 13 రద్దు చేయాలి.

## -గీత కార్మిక సొసైటీలకు మద్యం షాపులను అప్పగించాలి.



**అనకాపల్లి, జనవరి 28, మేజర్ న్యూస్:**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అబ్కారి పాలసీలో భాగంగా జారీ చేసిన జీవో నెంబర్ 13న రద్దు చేయాలని, గీత కార్మిక సొసైటీలకు 10% మద్యం షాపులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాంబిల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రాస్తారోకో, ర్యాలీ, ధర్నా మొదలగు ఆందోళన కార్యక్రమాల్ని గీత కార్మికులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ యాతకుల సంక్షేమ సంఘం కన్వీనర్ పెంకె మారెష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 13 వలన గీత కులాలకు కేటాయించిన మద్యం షాపులు మద్యం మాఫియా చేతిలోకి తరలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గీత కులస్తులను ముందు పెట్టి మద్యం సిండికేట్లు, దళారీలు ఏకమై గీత కులాల మద్యం షాపులను తన్నుకుపోయే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా మారేస్ అన్నారు. మండల గీత కార్మిక సంఘం నాయకులు రంగాల నాగరాజు మాట్లాడుతూ గీత కార్మికులకు ఉపాధి కల్పించవలసిన రాష్ట్ర ప్రభుత్వం ధనవంతులకు, మద్యం మాఫియాకు గీత కులాల మద్యం షాపులను అప్పగించే కుట్రలో భాగంగానే ఈ జీవో జారీ చేశారని అన్నారు. తక్షణం జీవో నెంబర్ 13 రద్దుచేసి రాష్ట్రంలో ఉన్న గీత కార్మిక సొసైటీలకు మద్యం షాపులను అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాంబిల్లి మండల యాత సంక్షేమ సంఘం నాయకులు పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కార్మికుల పొట్ట కొట్టే విధంగా జీవో జారీ చేశారని ఆక్షేపించారు. కేవలం కొంతమంది మద్యం వ్యాపారస్తులను సంతృప్తిపరిచే విధంగా ఈ జీవో జారీ చేసినట్లు కనిపిస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 13 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన మద్యం పాలసీలో గీత కార్మిక సొసైటీలకు మాత్రమే భాగస్వామ్యం కల్పించాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం తాహసిల్దార్ శ్రీనివాసరావుకి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుంగ అప్పారావు, పిల్లి సహదేవుడు, ఆర్.నూకరాజు, ఆర్ అప్పారావు, డి.నూకరాజు, కుమార్, జి.అన్నవరం, కండిపల్లి గణ, నొల్ల పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆధ్వర్యంలోగంజాయి విధ్వంస కార్యక్రమం









**పరవాడ ,జనవరి 28 ,మేజర్ న్యూస్**

459 గంజాయి కేసులలో సుమారు 17 కోట్ల 60 లక్షల విలువగల 35,000 వేల కేజీల గంజాయిని, 39 కేజీల హాషిష్ ఆయిల్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ధ్వంసం చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు.ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావు ఐపీఎస్ ఆదేశాల తో మరియు 2022 డిసెంబర్ 23న తేదీన ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్లో పేర్కొన్న విధానాన్ని అనుసరించి, అనకాపల్లి జిల్లా పోలీసులు మంగళవారం అనకాపల్లి జిల్లా, పరవాడ మండలంలో ఉన్న కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ వద్ద డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయి ధ్వంస కార్యక్రమాన్ని ఫార్మాసిటీ లో గల రాంకీ కోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లో ఇన్సినరేషన్ ద్వారా నిర్వహించారు.గంజాయి ధ్వంస కార్యక్రమానికి సంబంధించిన పోలీస్ శాఖ తెలిపిన వివరాల మేరకు1. మొత్తం కేసుల సంఖ్య: 459 2. గంజాయి మొత్తం పరిమాణం: 34,419 కిలోలు 3. హాషిష్ ఆయిల్ మొత్తం పరిమాణం: 39.4 లీటర్లు 4. అరెస్టయిన మొత్తం వ్యక్తులు: 1,304 5. స్వాధీనం చేసుకున్న మొత్తం వాహనాలు: 205 6. 1,000 కిలోల కంటే పైగా ఉన్న కేసులు: 9 7. 1,000 కిలోల కంటే తక్కువ ఉన్న కేసులు: 446 8. హాషిష్ ఆయిల్ కేసులు: 4 2024 సంవత్సరంలోని గంజాయి కేసులు: 2024లో, అనకాపల్లి జిల్లాలో 162 గంజాయి కేసులు నమోదు చేయబడ్డాయి. వీరిలో 423 మంది నిందితులు అరెస్టయ్యారు. 7,442.43 కిలోల గంజాయి, 112 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే 4 కిలోల హాషిష్ ఆయిల్ కూడా స్వాధీనం చేసుకోబడింది, దీని విలువ సుమారు ?3.72 కోట్లు. అంతకుముందు నమోదు చేసిన కేసులలో 145 మంది పరారీలో ఉన్న నిందితులు కూడా అరెస్టయ్యారు. గంజాయి విధ్వంసం కార్యక్రమంలో గౌరవ డిజిపి ద్వారకాతిరుమల రావు తో పాటు ఈగల్ డైరెక్టర్ ఐజిపి అకే రవి కృష్ణ ఐపీఎస్ , విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్ , అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఈగల్ ఎస్పీ కె.నగేష్ బాబు,అదనపు ఎస్పీ కె.ధీరజ్,అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, అనకాపల్లి ఆర్డిఓ షేక్ ఆయేషా, డీఎస్పీలు బి.అప్పారావు, వి.విష్ణు స్వరూప్, పి.శ్రీనివాసరావు, శ్రావణి, ఈ.శ్రీనివాసులు, పరవాడ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు ఇతర జిల్లా అధికారులు మరియు సిబ్బంది గంజాయి ధ్వంసం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకోండి : ఏడి రామకృష్ణ కీర్తి

**పరవాడ జనవరి 28 మేజర్ న్యూస్**



రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు సంవర్థక శాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి అన్నారు. పాడి రైతులందరూ ఈ పశువైద్య శిబిరాలను వినియోగించుకొని తమ పాడిని అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నామన్నారు.కృత్రిమ గర్భదారణ ద్వారా మేలు జాతి పెయ్యలను పొంది తమ పాడిని పెంచుకోవాలని సూచించారు.మేలు జాతి పశువులను అభివృద్ధి చేసుకుని రైతులందరూ పాల దిగుబడిని పెంపొందించుకోవాలని కోరారు. మంగళవారం లంకెలపాలెం పశువైద్య శాల పరిధిలోని మంత్రిపాలెం జివిఎంసి 85 వార్డు మరియు వాడ చీపురుపల్లి గ్రామాలలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని,తమ పశువైద్య సిబ్బంది 215 పశువులకు వైద్య సేవలు అందించారని,పశువులకు,గొర్రెలకు,మేకలకు నట్టలు నివారణ మందులు త్రాగించి,వ్యాధి నిరోధక టీకాలు,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పశు బీమా, పశుగ్రాస విత్తనాలు,చాఫ్ కట్టర్స్(గడ్డికోసే యంత్రాలు),మిశ్రమ దాణా పథకాలను సద్వినియోగం చేసుకుని పశు సంపదను,పాడి ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి,లంకెలపాలెం పశువైద్యులు డా.అశ్విని ప్రపుల్ల,వాడ చీపురుపల్లి పశువైద్యులు డా.సురేష్ కుమార్,పశు సంవర్థక శాఖ సిబ్బంది కల్యాణి,పశు సంవర్ధక సహాయకులు పద్మ, లక్ష్మణ్,బాలాజీ,భాస్కర్, నాగేశ్వర రావు మరియు మంత్రిపాలెం,85 వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్,వార్డు మెంబర్లు,డైరీ డైరక్టర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# నారా లోకేష్‌ను కలసిన జిల్లా అధ్యక్షులు కలమట

## కొత్తూరు మండలం నివగాం జూనియర్ కళాశాల అభివృద్ధికి నిధులివ్వండి

## నియోజకవర్గం దేశం కార్యకర్తల పరిస్థితి వివరించిన కలమట





**కొత్తూరు జనవరి 28( మేజర్ న్యూస్ )**

తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ నుకలసి నివగాం జూనియర్ కళాశాల కు అదనపు భవనాలకు నిధులుమంజూరు చేయాలని కోరుతూ పత్రం అందజేసినట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకట రమణ తెలియజేశారు. స్థానిక కలమట కాంప్లెక్స్ లోమంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఈ విషయాన్ని వెల్లడించారు. 2019 తెలుగుదేశం ప్రభుత్వం హయాం లో ఏర్పాటు చేసిన ప్రభుత్వకళాశాల లో మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,శాశ్వతంగా మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయనసానుకూలం గా స్పందించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ చేసినయువగళం పాదయాత్ర సోమవారం నాటికి రెండేళ్లుపూరైన సందర్భంగా కలమట శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అధికారం చేపట్టి 7 నెలల్లో రాష్ట్రా నికి ఐదు లక్షల కోట్లు రూపాయలు పెట్టుబడతెచ్చి బ్రాండ్ ఎ పి మార్చిన ఘనత ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడుదేనని కలమట అన్నారు. సియం దావోస్ పర్యటన విజవంతమైందనన్నారు. 2014-19 సంవత్సరాల మధ్య 11.40 కోట్ల రూపాయల పెట్టుబడులు తెస్తే తర్వాత వచ్చినవైకాపా వైకాపా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలనుబెదిరించి రాష్ట్రం నుండి పంపించివేశారని అన్నారు. 1061 కోట్ల రూపాయల వ్యయంతో ప్రారంభించిన రోడ్లు పనులు 61శాతం పూర్తి కాగా మిగిలిన పనులుఫిబ్రవరి నెలలోగా పూర్తి చేయడం జరుగుతుందన్నా రు. రాష్ట్రం సంక్షోభం లో ఉన్న సమయంలో ప్రజలకుమేలు చేయాలని ఉద్దేశ్యం తో చంద్రబాబు ఆలోచన లు కార్యారూపం దాలచేందుకు యువగళం పాదయాత్ర అనేక ఇబ్బందులు ఎదురైనా ముందుకుసాగారని అన్నారు. మీడియా సమావేశం లో కర్లెమ్మ సర్పంచ్ యల్ భగవాన్ దాసు నాయుడు, ఎద్దు శ్రీనివాసరావు, గండివలస తేజేశ్వరరావు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా కూటమి ప్రభుత్వం

### - శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట జనవరి 28 మేజర్ న్యూస్ :**

అధైర్య పడవద్దు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తుందని బాధితులకు బాసటగా నిలుస్తుందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతున్న పొట్నూరు గోవిందరావు వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయానిధి నుండి మంజూరైన రూ. 40, 500/-చెక్కును అందజేసిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అని పేద రోగుల చికిత్సకు అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కమిటీ కార్యదర్శి జామి వెంకట్రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వూన్న వెంకటేశ్వరరావు,ముద్దాడ గోపాలరావు, కోరాడ వేణుగోపాలస్వామి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి,జనవరి 28,మేజర్ న్యూస్:**

ప్రభుత్వం నిర్దేశించిన ఉపాధి హామీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న పనులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాలను అనుసరించి క్షేత్రస్థాయిలో పనులు నాణ్యత తో కూడి ఉండాలని , వేతనదారులకు ఉపాధి హామీ పని దినాలను ఎక్కువగా ఫారం పాండ్స్ ,ఫిష్ పాండ్స్ , ట్రెంచేస్ కి కేటాయించాలని అలాగే అగ్రియల్లిఎన్డ్ పనులకే ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఏపీవో విజయలక్ష్మి సాంకేతికత సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఆబ్కారి శాఖ పరిధిలో రెండు మద్యం దుకాణాలు కేటాయింపు

### భోగాపురం ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ వెల్లడి

**పూసపాటిరేగ, జనవరి 28, మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం కొల్లుగీత వారి ఉప కులాల వారికి భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో రెండు మద్యం దుకాణాలు కేటాయించినట్లు భోగాపురం ఎక్సైజ్ శాఖ సిఐ రవికుమార్ తెలిపారు. విజయనగరం జిల్లాకు 9 మద్యం దుకాణాలు కేటాయించగా అందులో భాగంగా భోగాపరో ఎక్సైజ్ శాఖ పరిధిలో పూసపాటిరేగ, భోగాపురం మండలాలుగాను చరక మద్యం దుకాణాన్ని కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఈ రెండు మద్యం దుకాణాలు కూడా గీత కార్మిక ఉప కులమైన సెగిరి కులానికి కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. కేటాయించిన మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 5 చివరి గడువు గా ప్రభుత్వ నిర్దేశించింది. మద్యం దుకాణానికి దరఖాస్తు చేసుకునేవారు అప్లికేషన్ ఫారం తో పాటు రూ. 2 లక్షల నాన్ రెఫెండబుల్ అప్లికేషన్ ( డిడి / చలానా), తాసిల్దార్ జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు తో పాటు నాలుగు పాస్పోర్టు ఫోటోలు జత చేయాల్సి ఉంటుందన్నారు. మద్యం దుకాణాల కేటాయింపులు ఫిబ్రవరి 7న జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఆటో ఆపరేటర్లకు అవగాహన సదస్సు

**పాలకొండ, జనవరి 28,మేజర్ న్యూస్**

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక ఇంధన శకటాల కార్యాలయ ఆవరణలో మంగళవారం మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ టి వేణుగోపాల్ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ అప్రమత్తంగా ఆటోలను నడపాలని ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకొని అతివేగంగా డ్రైవింగ్ చేయడం నేరమని ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా వారి ప్రాంతాలకు చేర్చే విధంగా డ్రైవింగ్ చేయాలని హెచ్చరించారు సరియైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ప్రతి ఆటో డ్రైవర్ కు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు నిబంధనలను అతిక్రమించకూడదని, ఏ డ్రైవర్ అయినా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తేకఠినమైన చర్యలు తప్పవని లైసెన్సులు కూడా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు,ఈ కార్యక్రమం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారులు అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ తో పాటు ఇతర వాహనాల ఆపరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌కు వినతి పత్రం



**లక్కవరపుకోట, జనవరి 28 మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యారంగ అభివృద్ధికి విశేష సేవలను అందిస్తున్న అతిథి అధ్యాపకులకు (గెస్ట్ లెక్చరర్స్) ఉద్యోగ భద్రత కల్పించాలని, కూటమి ప్రభుత్వం తరఫున మా సమస్యను క్యాబి నెట్ సమావేశంలో చర్చించాలనీ కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ అతిథి అధ్యాపకుల అసోసియేషన్ నాయకుడు కిత్తన్నపేట గ్రామానికి చెందిన శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కిలారి అప్పలరాజు సోమవారం విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి శాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాల విషయంలో అతిథి అధ్యాపకులు చాలా తక్కువ స్థాయిలో వేతనాలు పొందుతున్నారని మంత్రికి విన్నవించారు. కాంట్రాక్ట్ వ్యవస్థలోకి అతిథి అధ్యాపకులను తీసుకువచ్చి మినిమం టైమ్ స్కేల్ వర్తించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. పని గంటలు ఆధారంగా వేతనాన్ని చెల్లించడం వలన సెలవు రోజుల్లో వేతనం రాక మా కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయని తెలిపారు. గంటల లెక్కన కాకుండా నెలవారీగా ప్రభుత్వం మినిమంటైం స్కేల్ ఇచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం ఏప్రిల్ 22వ తారీఖున శృంగవరపుకోట సిరికి రిసార్ట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసినప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మినిమం టైమ్ స్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా నారా లోకేష్ కు గుర్తు చేశారు. విద్యాశాఖ అధికారులతో చర్చించి అధ్యాపకులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేసేలా తన వంతు సహకారం అందిస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారని అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పాముల వలస పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

**తె ర్లాం జనవరి 28(మేజర్ న్యూస్)**

మండలంలోని పాములవలస ఎంపీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జె .త్రినాధరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా పిల్లలతో ప్రార్థన చేయించి పాఠశాల తరగతులను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ రికార్డులను మధ్యాహ్న భోజన పథకాన్ని మరుగుదొడ్లను పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు జరిగే పరీక్షలను దగ్గరుండి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు డి రామ్మోహన్రావు మాస్టారు తో మాట్లాడుతూ పాఠశాలను పరిశుభ్రతగా ఉండేలా చూడాలని పాఠశాల ముందు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు .పిల్లలు లోగల నైపుణ్యతను వెలికి తీసేందుకు అనేక రకమైన ప్రశ్నలు వేశారు . అనంతరం నెమలం పాఠశాలలో జరుగు పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఉపాధ్యాయులు డి రామ్మోహన్ వు బత్తిని సురేష్ ఎండిఎం నిర్వహకులు ఆయా విద్యార్థులు ఉన్నారు.

# "అరకు చలి ఉత్సవ్"ను విజయవంతం చేయండి

## అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశం



**అరకులోయ, జనవరి 28, మేజర్ న్యూస్:**

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అరకు చలి ఉత్సవ్ ను విజయవంతం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. స్థానిక పర్యాటకాభివద్ధి సంస్థ హరిత వ్యాలీ రిసార్ట్స్ గోష్టి మందిరంలో అరకు చలి ఉత్సవ్ నిర్వహణపై పలు ప్రభుత్వ శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ శుక్రవారం నుంచి వచ్చే నెల ఒకటి,రెండవ తేదీల్లో అరకు చలి ఉత్సవ్ నిర్వహిస్తామన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉత్సవ్ ను అందరూ కలిసికట్టుగా జయప్రదం చేయాలని ఆయన సూచించారు. హంగు, ఆర్భాటాలతో వరుసగా మూడు రోజులపాటు చలి పేరిట అరకు ఉత్సవ్ ను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు,ఆచార,వ్యవహారాలు ప్రతిబింబించేలా ఉత్సవ్ ను నిర్వహిస్తామని,ఈ ఉత్సవాల్లో సుమారు పదివేల మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేసామన్నారు. ఉత్సవ సందర్భంగా ఆటపాటల నిర్వహణ,వినోద కార్యక్రమాలు, స్టాల్స్ ఏర్పాటు, ఫ్లవర్స్ ప్రదర్శన, గిరిజన వంటకాలు తదితర కార్యకలాపాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన వివరించారు. పారిశుద్ధ్యం, ట్రాఫిక్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని,అదే విధంగా విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో అధికారులు బాధ్యతతో అరకు చలి ఉత్సవ్ నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ సూచించారు. అనంతరం హెలి టూరిజం గోడపత్రికను ఆవిష్కరించారు. అదేవిధంగా ఉత్సవ్ వేదికలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్,పాడేరు ఐటిఐ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగు అధికారులు వేణుగోపాల్, డేవిడ్ రాజు,డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ మురళి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.బి.ఎస్.నందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమేష్ కుమార్ రావు, ఐ సి డి ఎస్ పి డి ఎన్.సూర్యలక్ష్మి, గిరిజన సంస్కృతి మ్యూజియం క్యూరేటర్ మురళి,తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు సూత్ర ప్రత్యేక ప్రదర్శన

**విశాఖపట్నం, మేజర్ న్యూస్, జనవరి 28:**

ఇండియన్ ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ సూత్రా వివాహ కాలానికి ప్రత్యేక వస్త్రాలతో వెడ్డింగ్ స్పెషల్ ఎడిషన్ విశాఖపట్నం వచ్చేసిందని,అనూహ్యమైన అపరిమిత వివాహ షాపింగ్ అనుభవం కోసం సూత్రా ఎగ్జిబిషన్ సందర్శించ వలసినదిగా సూత్రా నిర్వాహకులు కోరుచున్నారు. సూత్ర ఎగ్జిబిషన్ విశాఖపట్నంలోని నోవాటేల్ హొటల్‌లో జనవరి 28 నుండి 29 వరకు రెండు రోజులు ఉదయం 10 నుండి రాత్రి 9 గంటల వరకు



నిర్వహిస్తున్నారని . ఈ రెండు రోజులలో దేశం నలుమూలల నుండి 100 పైగా డిజైనర్లు అద్భుతమైన, వినుత్నమైన ఆవిష్కరణలతో ప్రదర్శనను అత్యంత కోలాహలంగా నిర్వహిస్తున్నారన్నారు. బ్రైడల్ కోచర్, ట్రెండింగ్ లెహంగాలు, బెస్పోక్ జ్యువెలరీ, డిజైనర్ క్లచ్‌లు, పాదరక్షల, ప్రత్యేకమైన గృహాలంకరణ సామగ్రి విస్తృత శ్రేణిని ఈ ప్రదర్శనలో సందర్శకులు చూడవచ్చుని, కోరుకునే అన్ని వస్త్రాలను ఒకేచోట అందించే ఒకే గమ్యస్థానం సూత్రా అని నిర్వాహకులు అన్నారు . ఈ ప్రదర్శన సాంప్రదాయ వస్త్రాల నుండి ఆధునిక వస్త్రాలు వరకు సరికొత్త ట్రెండ్‌లను ఆవిష్కరిస్తున్నాదని ఫ్యాషన్ పట్ల అభిరుచి కలవారు , పెళ్లికుమార్తెలు షాపింగ్ చేయడానికి ఈ ప్రదర్శన ఒక అద్భుతమైన అవకాశమని . ప్రత్యేక వివాహాల దుస్తులు, పండుగ దుస్తులు, ఉపకరణాలు, బెస్పోక్ గృహాలంకరణ సామాగ్రి , హేండీక్రాఫ్ట్స్ లభిస్తాయన్నారు.

# అధికారికంగా విడుదలైన స్కోడా కైలాక్



**విశాఖపట్నం, జనవరి 28 మేజర్ న్యూస్ :**

స్కోడా ఆటో ఇండియా మొట్టమొదటి సబ్-4 మీటర్ ఎస్‌యువి కైలాక్, అధికారికంగా భారతీయ రహదారులపైకి వచ్చిందని . ఇది బ్రాండ్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని దీని విడుదలతో, కైలాక్ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఎస్‌యువి మార్కెట్‌లో స్కోడాకు కొత్త క్షితిజాలను తెరుస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు ఎక్కువ డిమాండ్ కలిగిన సబ్-4 మీటర్ల విభాగంలో బ్రాండ్ మొదటి సమర్పణని, ఇది స్కోడా కొత్త మోడరన్ సాలిడ్ డిజైన్ లాంగ్వేజ్‌ను ప్రదర్శించిన భారతదేశంలో మొదటి మోడలని ఇది దృఢత్వం, కార్యాచరణ, ప్రామాణికతను చాటి చెబుతుందని, వినియోగదారులకు డెలివరీలు, టెస్ట్ డ్రైవ్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు . స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ,"కైలాక్ అధికారికంగా అందుబాటులోకి వచ్చిందని . రాబోయే ఏడాదుల్లో భారతదేశంలో స్కోడా వృద్ధి పథాన్ని ముందుకు తోడ్కొని వెళ్లేందుకు సిద్ధంగా ఉందని, ఇది భద్రత, అసాధారణమైన డ్రైవింగ్ డైనమిక్స్, సెగ్మెంట్-లీడింగ్ ఫీచర్లను మిళితం చేస్తుందని కుషాక్, స్లావియా విజయాల అనంతరం కైలాక్ భారతదేశం-కేంద్రీకృత ఉత్పత్తి వ్యూహాన్ని కొనసాగిస్తోందని నూతన మార్కెట్లలోకి ప్రవేశించేందుకు, స్కోడా కుటుంబంలోకి మరింత మంది వినియోగదారులను తీసుకురావడానికి సహాయపడుతుందన్నారు . కైలాక్ అందుబాటు ధరలతో, భారతీయ రహదారులపై యూరోపియన్ టెక్నాలజీని నిజంగా ప్రజాస్వామ్యం చేస్తుందని మేము చెప్పగలం" అని ధీమా వ్యక్తం చేశారు.

# ఫిబ్రవరి 3న చైర్మన్ ఎంపిక

**పాలకొండ, జనవరి 28,మేజర్ న్యూస్**

స్థానిక నగర పంచాయతీకి సంబంధించి ఫిబ్రవరి మూడో తారీఖున చైర్మన్ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నగర పంచాయతీ కమిషనర్ సామంచి సర్వేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్వహిస్తున్న చైర్మన్ ఎంపికకు స్థానిక సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరుగుతుందని తెలియజే శారు. ఈనెలజనవరి 30వ తారీకు లోపు సభ్యులందరికీ ఈ విషయాన్ని స్పెషల్




నోటీసు ద్వారా తెలిపి ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సభ్యులం దరూఫిబ్రవరి 3వ తారీకు న నగరపంచాయతీ కార్యాల యానికి వచ్చి చైర్మన్ ఎంపిక నిర్వ హించారని కోరారు.

# నిర్మాణ సామాగ్రితో వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025

**విశాఖపట్నం, జనవరి 28, మేజర్ న్యూస్:**

నిర్మాణ సామగ్రి ఎక్స్‌పో అయిన వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025, ఏప్రిల్ 13 నుండి 16, 2025 వరకు న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక యశోభూమి ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుందని నిర్వాహకులు చెప్పారు. 50,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ఎక్స్‌పో 150,000 కంటే ఎక్కువ దేశీయ సందర్శకులను, 2,000 కంటే ఎక్కువ అంతర్జాతీయ కొనుగోలు దారులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఇది ప్రపంచ సహకారాలు వ్యాపార వృద్ధికి ఒక డైనమిక్ వేదికను సృష్టిస్తుందనీ, ఇన్నోవేషన్ ఎక్సలెన్స్‌ను ప్రదర్శిస్తోందన్నారు. వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025 బ్రాండ్ అంబాసిడర్ గా బాలీవుడ్ ఐకాన్ సునీల్ శెట్టి వ్యవహరించనున్నారన్నారు. పరిశ్రమకు దాని ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025లో 600 మంది కి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటారనీ, ప్రతి ఒక్కరూ నిర్మాణ సామగ్రిలో అత్యాధునిక ఆవిష్కరణలను తెరపైకి తెస్తారన్నారు. స్థిరమైన పరిష్కారాల నుండి డిజిటలైజ్డ్ తయారీ పద్ధతుల వరకు, ఈ ఎక్స్‌పో ఈ రంగంలో భారతదేశం యొక్క పురోగతికి ప్రదర్శనగా ఉంటుందని చెప్పారు.



# రైతుల సమస్యలు మంత్రికి కనిపించవా....

**- 40 రోజులుగా కళ్లాల్లోనే రైతుల ధాన్యం - సొంత మండలంలో ఇలా ఉంటే రాష్ట్రంలో రైతులు పరిస్థితి ఏంటి?**

**- రాష్ట్ర కళింగ కర్పోరేషన్ మాజీ డ్కెరెక్టర్ హేమసుందరరాజు**

కోటబొమ్మాళి, జనవరి 28, మేజర్ న్యూస్:
మండలంలోగల 27 గ్రామ సచివాలయాల పరిధిలో 40రోజులుగా ధాన్యం కొనుగోలుకు టార్గెట్‌లు లేక రైతుల పండించిన ధాన్యం కళ్లాల్లోనే ఉండిపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని, రైతుల సమస్యలు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి కనిపించటం లేదాయని రాష్ట్ర కళింగ కర్పోరేషన్ మాజీ డ్కెరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు పండించిన పంట ఇంటి, కళ్లల వద్దనే ఉండేపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇదే అదునగా చూసుకొని ప్రైవేటు వ్యాపారులు వారికి నచ్చిన రేట్లుకు అడుగుతున్నారని, వీరికి ఇవ్వలేక, ప్రభుత్వం కొనుగోలు చేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడి నష్టపోతున్నారని, ఈ విషయం మంత్రికి తెలియకపోవడం బాదాకరమన్నారు. జిల్లా అధికారులతో పదేపదే సమీక్షలు నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు ధాన్యం కొనుగోలు టార్గెట్లుకు అనుమతులు ఎందుకు ఇప్పించలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగొలు చేసిన 12 గంటల్లోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమచేస్తున్నామని పదేపదే గొప్పలు చెప్పుకుంటున్న మంత్రి, ముందు రైతుల వద్దనుంచి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతుల శాఖామంత్రి సొంత మండలంలోనే ఈ పరిస్థితి ఇలా ఉంటే ఇక రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎలో ఉంది అర్థమవుతుందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.

రైతుల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని రైతులకు పెట్టుబడి సాయం అందించక, సమాయానికి విత్తనాలు, ఎరువులు అందించకపోగా చివరకు ధాన్యం కొనుగోలులో కూడా ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైన మంత్రి స్పందించి ధాన్యం కొనుగోలుకు సచివాలయాలకు టార్గెట్లుకు అనుమతులు ఇవ్వాలన్నారు.

# కళల జాతర రథసప్తమి వేడుక

## ఫిబ్రవరి 3న ఆర్ట్స్ కళాశాల వేదిక ప్రవేశం ఉచితం.. అందరూ ఆహ్వానితులే

శ్రీకాకుళం, జనవరి 28, మేజర్ న్యూస్:
రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర పండుగగా ప్రకటించిన అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి కోసం జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా మూడు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగాఆర్ట్స్ కళాశాల మైదానంలో ఈనెల 3వ తేదీన నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాథమికంగా ప్రకటించారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 10:30 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రవేశం ఉచితం. పార్కింగ్ కోసం కోడి రామ్మూర్తి స్టేడియంను సిద్ధం చేస్తున్నారు. ఆర్ట్స్ కళాశాలలో ఫుడ్ స్టాల్స్ కూడా అందుబాటులో ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన కళాకారులు ఈ వేడుకలలో ప్రదర్శనలు ఇవ్వనున్నారు. క్లాసికల్ సంగీతం, నృత్యం, ఫోక్ డ్యాన్స్, వెస్ట్రన్ డ్యాన్స్ వంటి అనేక రకాల కార్యక్రమాలు జరుగుతాయి. పెద్ద ఎత్తున బాణాసంచా వెలుగులతో కార్యక్రమాలు ముగుస్తాయి. ప్రముఖ గాయకులు మంగ్లీ, జాతీయస్థాయి సంగీత కళాకారులు, నర్తకులు ఈ వేడుకకు హాజరవుతున్నారు. ప్రాథమికంగా ఖరారైన ఆ కార్యక్రమాల వివరాలిలా ఉన్నాయి. ఫిబ్రవరి మూడో తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఆరోహి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ బృందం సినీ లైట్ క్లాసికల్ మ్యూజిక్ తో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి . 3.15 గంటలకు దుంప ఈశ్వర్ ఆధ్వర్యంలో సినీ క్లాసికల్ మ్యూజిక్, 3.30 నుంచి యామిని కృష్ణ ఆధ్వర్యంలో క్లాసికల్ వోకల్ ప్రదర్శన ఉంటుంది. 3.45 నుంచి 4 గంటల వరకు పరిమళ గ్రూప్ ఆధ్వర్యంలో క్లాసికల్, ఫోక్ డాన్స్, 4.00 గంటల వరకూ శ్రీమతి అనురాధ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్, 4.15 నుంచి 4.45 వరకు సుందరంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాక్సోఫోన్ సంగీత ప్రదర్శన ఉంటాయి. 4.45 నుంచి మావుదూరు శ్రీనివాస శర్మ క్లాసికల్ వయోలిన్, 5.15 గంటలకు లక్ష్మి గణపతి శర్మచే సినీ క్లాసికల్ మ్యూజిక్, 5.45 కు నీరజ సుబ్రహ్మణ్యం తో క్లాసికల్ డాన్స్, 6.00 గంటలకు రఘుపాత్రుని శ్రీకాంత్ క్లాసికల్ డాన్స్, 6.30కి సాంప్రదాయం కూచిపూడి గురుకులం యోగ డాన్స్, 7.00కి సభా కార్యక్రమం లెజర్ షో, 8.00కి జోష్ శివ వెస్ట్రన్ డాన్స్, 8.15కి ప్రముఖ గాయని మంగ్లీ బృందంతో సిని మ్యూజిక్, 10.15కి పెద్ద ఎత్తున బాణాసంచా వెలుగులతో కార్యక్రమం ముగిస్తుంది.

# స్మశాన వాటికకు రోడ్డు పనులు ప్రారంభం ఈ సారైనా పూర్తయ్యానా.!



సంతబొమ్మాళి, జనవరి 28,మేజర్ న్యూస్:
మండల కేంద్రం సంతబొమ్మాళి వెలమ వీధికి సంబందించిన స్మశాన వాటికకు రోడ్డు లేక పాడి మోయడానికి కూడా పలువురు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. వెలమ వీధికి దాదాపు కిలోమీటరు దూరం ఉండే ఈ స్మశాన వాటికకు సరైన రోడ్డు లేక పోవడం తో శవ యాత్ర వరి పొలాల్లో నడవలేని దుస్థితి లో అంతిమ యాత్ర సాగేది. పలు మార్లు గ్రామ పెద్దలు అధికారులు వద్ద మోరపెట్టు కున్న ఫలితం దక్కలేదు గతం లో ఒకసారి వంశధార కాలువ వెంబడి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టిన పూర్తి స్థాయిలో జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఈ రోడ్డు సమస్య ఉండిపోయింది. కాగా ఇటీవల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టిలో వెలమ వీధి స్మశాన నానికి రోడ్డు విషయం తీసుకు రాగా వెంటనే స్పందించి నిధులు అందిస్తా పనులు చేపట్టండని గ్రామ పెద్దలకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం పనులు ప్రారంభం అయ్యాయి. ఇప్పటికైనా గ్రామ పెద్దలు అధికారులు చొరవ చూపి రోడ్డు పనులు పూర్తి స్థాయిలో జరపాలని స్థానికులు కోరుతున్నారు.

### స్ప్రింక్లర్ పైపులు కొరకు రైతు సేవ కేంద్రాలలో

# రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



మెలియాపుట్టి. జనవరి 28. మేజర్ న్యూస్:
స్ప్రింక్లర్ పైపులు కావలసిన రైతులు సమీప రైతు సేవా కేంద్రాలలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడి. ఎల్ .మధు అన్నారు. మంగళవారం మెలియాపుట్టి మండలం గోప్పిలి,గోకర్ణ పురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వేరుశెనగ, మొక్కజొన్న, పెసలు, మినుములు , నువ్వులు పండిస్తున్న రైతుల పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు అపరాలు, వేరుశనగ, మొక్కజొన్న నువ్వులు, పంటల పైన తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు .అలాగే సస్యరక్షణ చర్యలు విధిగా చేపట్టాలని కోరారు. ముఖ్యంగా అపరాలలో కాయ తోలుచు పురుగు మరియు పలాకు తెగులు అలాగే వేరుశనగ లో పొగకులద్దె పురుగు, వేరు కుళ్ళు తెగులు పైన సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి %బా%.దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు వాసు, పావని మరియు రైతులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని కలసిన బీజేపీ అధ్యక్షులు సిరిపురం

కొత్తూరు జనవరి 28(మేజర్ న్యూస్)
కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్నా యుడుని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుసిరిపురం తేజేశ్వరరావు మంత్రి స్వగృహం లో మర్యాదాపూర్వకంగా కలిశారు. పేద ప్రజల అభివృద్ధికి కూటమి పార్టీల భాగస్వామ్యపార్టీ లతో కలసిపనిచేద్దామని అన్నారు. అధ్యక్షునిగా ఎన్నికైెందుకు సిరిపురం ను అభినందించారు. ఆయన వెంట బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ చల్లా వెంకటేశ్వరరావు ఉన్నారు.



# మూగ జీవులైన పశువులకు వైద్యం అవసరం

## - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



గార, జనవరి 28, మేజర్ న్యూస్:
మూగ జీవులైన పశువులకు వైద్యం అవసరం అని గుర్తించి పశువైద్యాశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. గార మండలం శ్రీకూర్మం పంచాయతీ జల్లపేట గ్రామంలో పశుశంవర్థక ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక అతిధిగా హాజరై కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ముందుగా పశువైద్య శిభిరం ఏర్పాట్లు పరిశీలించి ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. పాడి పశువుల వలన నిత్యం ఆదాయం ఉంటుందని, రైతు సోదరులు పశువుల వ్యాధులకు కావలసిన వైద్యం అందించే నిమిత్తం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతు సోదరులు నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చికిత్స తో పాటు వాటికి కావలసిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ ఏడి, ఏ హెచ్ ఏ, విఏఎస్, జిఎం, డాక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అరసవిల్లి రథసప్తమి వేడుక ఉత్సవానికి

# పటిష్ట భద్రత చర్యలు

**- రథసప్తమి వేడుకలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ - జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**

**- రథసప్తమి బందోబస్తు, భద్రత ఏర్పాట్లు పై సమీక్షించిన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**

శ్రీకాకుళం టౌన్, జనవరి 28, మేజర్ న్యూస్
. శ్రీకాకుళం పట్టణంలో ఫిబ్రవరి 2,3,4 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే ప్రత్యక్ష దైవం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు కు చేపట్టే భద్రత, బందోబస్తు ఏర్పాట్లు,అవసరమగు పోలీసు ఫోర్స్, సిబ్బంది కేటాయింపు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు కు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రథసప్తమి వేడుక రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతియుతంగా నిర్వహించే విధంగా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలు నిరంతరం సీసీటీవీ, డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలన్నారు. ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీసు సిబ్బంది,అధికారులు సమన్వయం చేసుకుంటూ వేడుక ప్రశాంతంగా నిర్వహణకు ప్రటీష్ట చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులతో సంప్రదించి వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగు ప్రాంతాలను, లైటింగు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పట్టణంలోకి పెద్ద వాహనాలను రాకుండా అవసరమైన ప్రదేశాల్లో ట్రాఫిక్ మళ్ళింపులు చేపట్టాలన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో సూర్య నమస్కారాలు,శోభయాత్ర, క్రీడాలు, హెలికాప్టర్ ఎగ్జిబిషన్,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాల్లో ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీ సూర్యనారాయణ స్వామివారిని భక్తులు ప్రశాంతంగా దర్శనాలు చేసుకొనే విధంగా ఎండోమెంటు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, క్యూ లైన్లును వంపేందుకు భారీకెడ్లు ఏర్పాటు,ఎటువంటి పిక్ పాకెట్స్ జరగకుండా క్రైం బృందాలను నియమించాలన్నారు. వృద్ధులు,దివ్యాంగులు, బాలింతలకు దర్శనానికి అవసరమైన సేవలందించేందుకు స్వచ్ఛంద సేవకులు సేవలు ఉపయోగించాలన్నారు. రథసప్తమి రోజున పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ముఖ్య కూడళ్ళలో బ్యారికేడింగు ఏర్పాటు చేయాలన్నారు. దర్శన టికెట్ కౌంటర్లు, ప్రసాదం విక్రయ కేంద్రాలు,పార్కింగు ప్రాంతాలు ప్రజలకు తెలిసే విధంగా సూచిక బోర్డులను సంబధిత అధికారులతో సంప్రదించి ఏర్పాటు చేయాలన్నారు. శాంతియుతంగా,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రణాళిక రూపొందించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.వేడుకలు ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలు, మార్పులు,సాధ్యసాధ్యాలను అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీలు కెవి రమణ పి. శ్రీనివాసరావు,డిఎస్పీ వివేకానంద్,అప్పారావు, ప్రసాద్ రావు, శేషాద్రి, జిల్లాలోని సిఐలు,ఆర్ఐ, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.




### యాజమాన్య పద్ధతులు

# చేపడితే దిగుబడులు

ఆమదాలవలస రూరల్, జనవరి 28, మేజర్ న్యూస్
చెరకు, మొక్కజొన్న పంటలకు తగిన యాజమాన్య పద్ధతులు చేపడితే ఆశించిన దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం కొరపాం, నిమ్మ తొర్లాడ




గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ పంటలను పరిశీలించారు. నాగావళి నది తీర గ్రామాల్లో రబీ సీజన్ లో సాగు చేస్తున్న పంటలకు తగిన జాగ్రత్తల పాటించాలన్నారు. ఎరువులు అధిక మొత్తంలో పంటలకు వేయకుండా వ్యవసాయ సిబ్బంది సూచనల వాడకం చేపట్టాలన్నారు. అధిక ఎరువుల వలన పంటలకు అనర్థాలు తప్పన్నారు. సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులు దృష్టి సారించాలన్నారు. సేంద్రీయ విధానం వలన పంటలకు తెగుళ్ల రాకుండా కొంతమేర నివారించవచ్చునన్నారు. అనంతరం అపరాల సాగు పంటలను పరిశీలించారు. అపరాల పంటకు తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ ఎస్. రాజశేఖర్, టి. లావణ్య, రైతులు పాల్గొన్నారు.

# రైతుల కోసమే పశు ఆరోగ్య శిబిరాలు

ఆమదాలవలస రూరల్, జనవరి 28, మేజర్ న్యూస్
రైతుల కోసమే పశు ఆరోగ్య శిబిరాలను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని సర్పంచ్ సనపల చెల్లం నాయుడు అన్నారు. ఆమదాలవలస మండలం చీమల వలస గ్రామంలో మంగళవారం పశు ఆరోగ్య శిబిరాన్ని




నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగుతో పాటు దాని అనుబంధ రంగాలైన పాడి, గొర్రెలు, మేకలు, పెరటి కోళ్లు పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. రైతులు పాడి పశువులు పెంపకం ద్వారా పాల ఉత్పత్తి చేపట్టి ఆదాయం పొందవచ్చునన్నారు. పశువులకు సాధారణ, గర్భకోశ, వ్యాధులకు మందులు వేస్తున్నట్లు పశు వైద్యాధికారి ఓంకార్ తెలిపారు. పశువుల్లో వచ్చే వ్యాధులు పట్ల రైతుల అవగాహన కలిగి ఉండాలన్నారు. పశువులకు దానాగా ఉపయోగించే ఏక వార్షిక, బహువార్షిక పశుగ్రాసాల సాగుపై రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.గొర్రెలు, మేకలు పెంపకం దారులు సీజన్లకు వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వ్యాక్సిన్లు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు ఇబ్బంది పెడితే సహించం:ఎమ్మెల్యే హెచ్చరిక

అరకులోయ, జనవరి 28, మేజర్ న్యూస్:
ఆసుపత్రిని ఆశ్రయించే రోగులకు ఇబ్బంది పెడితే సహించేది లేదని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు,ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రేగం.మత్స్యలింగం హెచ్చరించారు.స్థానిక వైద్య విధాన



పరిషత్ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు.ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే,ఆసుపత్రి చైర్మన్ రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు గురై వైద్యం కోసం స్వగ్రామాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి ఆసుపత్రికి తరలివచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా ప్రవర్తించి ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు.రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ వైద్యులు సహకరిస్తున్నప్పటికీ, వైద్య సిబ్బంది మాత్రం రోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్టు తెలిసిందని ఆయన చెప్పారు.ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కొంతమంది వైద్య సిబ్బంది ప్రవర్తనతో రోగులు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులను ఇబ్బందులకు గురి చేయడం వైద్య సిబ్బందికి తగునా అని ఆయన ప్రశ్నించారు.బాధ్యతతో విధులు నిర్వర్తించకుండా రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణితో అవిలంబించే సిబ్బంది బదిలీలపై ఇక్కడి నుంచి వేరే చోటకి వెళ్ళిపోవచ్చని ఆయన సూచించారు.రోగులకు ఇబ్బందులు పెట్టే సిబ్బంది అవసరమైతే సెలవులపై కూడా వెళ్ళవచ్చున్నారు.
ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఆసుపత్రిలో పనిచేసే వివిధ కేటగిరీల ఉద్యోగులు సమస్యలు ఎదురైనప్పుడు ఆ సమస్యల పరిష్కారానికి తమను,లేదా ఆసుపత్రి సూపరింటెండెంట్ ను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం తెలిపారు.ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాము, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనంలో దివ్యాంగులు కూడా ఒక భాగమే

**- దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు - ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ అందజేత**

**- కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం టౌన్, జనవరి 28, మేజర్ న్యూస్:** ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారముతో దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం డివిజన్ పరిధిలోని దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తో కలసి ముఖ్య అతిధిగా హాజరైయారు. కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ శిబిరానికి హాజరైన దివ్యాంగుల వద్దకు వెళ్లి వారి నుండి వినతులు స్వీకరించి వారి సమస్యలు సత్వారం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.
ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. సుమారు రూ 50 లక్షల రూపాయల ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన ఆప్టిమైజ్డ్ వర్క్‌ఫ్లోలు, అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ తయారీ సౌకర్యాలతో అధిక నాణ్యత గల పరికరాలను అర్హులను గుర్తించి అందివ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి సదా అందుబాటులో ఉంటామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు అందరూ కలసి ఈ కార్యక్రమని నిర్వహించడం జరుగుతుందన్నారు. పలాస, టెక్కలి, శ్రీకాకుళం డివిజన్లలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. త్రిచక్ర, బ్యాటరీ వాహనాలు కావాలని చాలా వరకు దరఖాస్తులు వస్తున్నాయన్నారు. గతంలో అలింకో వారి సహకారంతో రెండుసార్లు క్యాంపులు నిర్వహించడం జరిగిందని అందుకు ఎం పి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో పలువురి కోరిక మేరకు వికలాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అందున వస్తున్న వినతులు సత్వరం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశం దివ్యంగుల పాలిట గొప్ప వరం అన్నారు. దివ్యాంగులకు వారి అవసరం మేరకు వైద్య నిపుణుల ద్వారా అర్హతను గుర్తించి వారికి అవసరమైన కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు,మూడు చక్రాల సైకిల్, వాకింగ్ స్టిక్స్, తదితర ఉపకరణాలను మంజూరు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారముతో నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అర్హత గుర్తించిన ఒకటిన్నర నెలలోపు పూర్తి స్థాయిలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారం అన్నారు. జిల్లాలో ఉన్న దివ్యంగులు అందరూ.. ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడి కవిత, కార్యాలయ సిబ్బంది వివిధ మండలాల నుండి విభిన్న ప్రతిభావంతులు హాజరైయారు.

## ప్రతి ఇంటికి కిచెన్ షెడ్ తప్పనిసరి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, జనవరి 28, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గృహాలకు కిచెన్ షెడ్డు తప్పనిసరిగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రోజువారీ ఇంటిలో ఉండే కాంపోస్టింగ్ పిట్ పై సర్వే చేయాలి అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ పంచాయతీ రాజ్ అండ్ రూరల్



డెవలప్మెంట్ వారు ఇచ్చిన సూచనలు లో ప్రధానంగా ప్రతి ఇంటి దగ్గర వ్యక్తిగత కాంపోస్ట్ పిట్ సర్వే చేయాలని ప్రతి ఇంటి దగ్గర కిచెన్ షెడ్ ఏర్పాటు చేసే స్థలం పరిశీలించి ఉన్న చోట కిచెన్ షెడ్ ఏర్పాటు చేసే విధంగా ప్లాన్ చేయాలని గ్రే వాటర్ మేనేజ్మెంట్ నిర్వహించాలని అలాగే ప్రతి నెల మూడువ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రా లో భాగంగా వచ్చే నెల 15 వ తేదీ నాటికి అన్ని ఎస్ డబ్ల్యు పి సి షేడ్స్ వర్కింగ్ లోకి తీసుకురావాలని ఆయన అన్నారు.

## క్రియాశీల కార్యదర్శికి మాజీ ఎమ్మెల్యే అభినందన

**కొత్తూరు జనవరి 28(మేజర్ న్యూస్ )** వైయస్సార్‌జిల్లా కమిటీ క్రియాశీల కార్యదర్శి గా గంధవరపు నాగేంద్ర ను అధిష్టానం నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆమె



కార్యాలయంలో నాగేంద్రను అభినందించారు. పార్టీ అభివృద్ధి కృషి చేయాలనిఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, గండివలస ఆనందరావు, వి లక్ష్మీనారాయణ రాడ రాజు తదితరులు ఉన్నారు.

**ఎంపీ ఎమ్మెల్యేలకు యాత్ర ఆహ్వాన పత్రికలను అందించిన**

## కిన్నెర వాడ గ్రామ పెద్దలు

**సారవకోట, జనవరి 28, మేజర్ న్యూస్:** కిన్నెరవాడ గ్రామంలో ఫిబ్రవరి 1 నుండి 5 రోజులు పాటు శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి 55వ యాత్ర ఉత్సవాలు కోసం ఆహ్వాన



పత్రికలను గ్రామ పెద్దలు రామ్మోహన్ నాయుడు నరసన్నపేట ఎమ్మెల్యే బి రమణమూర్తి శ్రీకాకుళం ఎమ్మెల్యే జి శంకర్రావు లకు అందించారు మాజీ సర్పంచ్ ధరలోత్సవం సర్పంచ్ ప్రతినిధి పంచి రెడ్డి సూర్యనారాయణబీ తరవాన్మధరావు ఆలయ అర్చకులు కే సిద్దయ్య స్వామి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటనపై నిరసన



**అరకులోయ, జనవరి 28, మేజర్ న్యూస్:** టూరిజం అభివృద్ధి పేరుతో 1/70 చట్టాన్ని సవరణ చేయాలని సాక్షాత్తు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల.అయ్యన్నపాత్రుడు ప్రకటించడం పట్ల ఆదివాసుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.విశాఖ మహానగరంలోని ఓ ప్రైవేటు హోటల్లో సోమవారం నిర్వహించిన అరకు చలి ఉత్సవ్ గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ షెడ్యూలు ఏరియాలో టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉందనడాన్ని గిరిజనులు ఖండిస్తున్నారు. రాష్ట్ర శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు ప్రకటన ఆదివాసుల చట్టాలు,హక్కులకు తీవ్ర విఘాతం కలిగించే విధంగా ఉందని రాష్ట్ర,జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిల్లో. సురేంద్ర,పొద్దు.బాలదేవ్ పేర్కొన్నారు. దినపత్రికలలో వెలువడిన స్పీకర్ ప్రకటనను చూసిన ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు,సభ్యులు గిరిజన భవనంలో అత్యవసరంగా సమావేశమై నిరసన వ్యక్తం చేశారు.అసెంబ్లీ స్పీకర్ గిరిజన వ్యతిరేక విధానాన్ని ఖండించాలని నాయకులు పిలుపునిచ్చారు.1/70 చట్టం సవరణ ప్రకటన స్పీకర్ వ్యక్తిగతమా లేక తెలుగుదేశం పార్టీ విధానమా ప్రభుత్వం వెంటనే స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆదివాసుల అభివృద్ధి అంటే హోటళ్లు,రెస్టారెంట్ల నిర్మాణం కాదని, గిరిజనులు కాయ కష్టం చేసి పండించే వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ప్రకటించడం, చమటోడ్చి సాగు చేసే కాఫీ గింజల్ని గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయడం,జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించడం,గిరిజన ప్రాంతంలో నూటికి నూరు శాతం అర్హులైన ఆదివాసులతో ఉద్యోగాల నియామకం చేపట్టడం,రాజ్యాంగబద్ధంగా సక్రమించిన హక్కులు,చట్టాలను కాలరాయకుండ సమర్థవంతంగా అమలు చేయడం వంటివి చేపడితేనే ఆదివాసుల అభివృద్ధి అవుతోందని వారు తెలిపారు.పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం లోతైన అధ్యయనం చేసి పెట్టుబడులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలే తప్ప చట్టాల సవరణకు పూనుకొని గిరిజనులకు నష్టం చేయడం కాదని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు హితవు పలికారు. ఆదివాసుల మనోభావాలను దెబ్బతీసే ఈ ప్రకటనను అసెంబ్లీ స్పీకర్ తక్షణమే వెనక్కి తీసుకోవాలని కిల్లో. సురేంద్ర,పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.స్పీకర్ ప్రకటనతో తెలుగుదేశం ప్రభుత్వం గిరిజనులకు నష్టం చేకూర్చే ఏ కార్యక్రమాన్ని చేపట్టిన దానికి వ్యతిరేకంగా ఉద్యమించేందుకు ఆదివాసులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, కార్యకర్తలు జి.చిన్నబాబు,జి.బుజ్జి బాబు,కేశవ్,భగవాన్, మోహన్,కార్తీక్, లక్ష్మణరావు, సువర్ణరాజు,సోమేలి రాజు,శరభగుడ పెసా కమిటీ నాయకుడు కె.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకోసం కమ్యూనిటీ హాల్ మంజూరు



**కొత్తూరు జనవరి 28(మేజర్ న్యూస్ )** మండల కేంద్రమైన కొత్తూరు అల్లు వీధిలో మహిళలు కోసంమంజూరు చేసిన కమ్యూనిటీ భవనం పనులనుమండల పరిషత్ నేత తులసీ వర ప్రసాదరావు ప్రారంభించారు.గత కొంతకాలం నుండి మహిళలు విజ్ఞప్తి మేరకు మంజూరు చేసిన భవనం స్లాబు పనులకు ఆయన ప్రారంభం చేయడం పట్ల సంతోషంవ్యక్తం చేశారు.

**ఎల్ కోట మండల కేంద్రంలో**

## మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**లక్కవరపుకోట, జనవరి 28, మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండల కేంద్రంలో మంగళవారం ఎంఈఓ కార్యాలయం వద్ద సిఐటియు యూనియన్ నాయకుల ఆధ్వర్యములో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా చేపట్టారు ఈ ధర్నా ను ఉద్దేసించి సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు హైస్కూల్లో 9 -10 తరగతి పిల్లలకు ఊరకనే వండి పెడుతున్నారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంటమ్మలతో ఊరికనే వండించుకుంటున్నాయి అని వంట చేస్తున్న వంటలకు వండినందుకు జీతాలు చెల్లించ కుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నాయి అన్నారు 9 10 తరగతి పిల్లలను లెక్కల్లోకి తీసుకొని వండిన వారికి జీతాలు చెల్లించాలి అలాగే తొలిగించిన కార్మికుల్ని విధుల్లోకి తీసుకుని వారికి జీతాలు ప్రభుత్వమే చెల్లించాలి అని లేని పక్షంలో వచ్చేనెల ఒకటవ తేదీ నుండి 9-10 తరగతుల పిల్లలకు వంటలు బందు చేస్తాము అని హెచ్చరించారు 2024 డిసెంబర్ నుంచి కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాయి అని ఆ పథకాన్ని ప్రైవేట్ సంస్థ అయినటువంటి అక్షయపాత్రకు అప్పగించారు వారు వంట చేసి పిల్లలకు భోజనం పెట్టినందుకు సొమ్ము చెల్లిస్తున్నారు మరి అక్షయపాత్ర సమస్త పై ఉన్న ప్రేమ మధ్యాహ్న భోజన నిర్వాహకులపై రాష్ట్ర ప్రభుత్వంకుఎందుకు లేదని సిఐటియు నాయకులు ప్రశ్నించారు 9 10



తరగతి పిల్లలకు వండినందుకు వండిన వాళ్ళకి జీతాలు చెల్లించాలి వంటమ్మలకు చెల్లించాలని ప్రభుత్వమే వంట సరుకులు మరియు వంట గ్యాస్ సరఫరా చేయాలని వంటములకు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని ప్రమాదబీమాసౌకర్యంకల్పించాలని ఏకరూప కాటన్ దుస్తులుఇవ్వాలని ప్రతి నెల 5వ తేదీ కల్లా జీతాలు చె ల్లించాలనితొలగించినవారినివిధుల్లోకి తీసుకొవాలి కనీస వేతనం 10000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పి దేవి వెంకటయ్య యు వెంకటఅప్పల నర్స జే లక్ష్మి డి లక్ష్మీబాయి ఎస్ కే పీర్ బి జె రమాదేవి ఆర్ రామలక్ష్మి బి సన్యాసమ్మ బి సత్యవతి కే సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## 6 లైన్‌ల రోడ్డు వలన మాకు కష్టాలు

**హెచ్జీ ఇన్ ప్రా కంపెనీ వద్ద గిరిజన ఆందోళన**



**రామభద్రపురం, జనవరి 28, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావివలస గిరిజన పంచాయితీ సమీప గుండా వెళ్తున్న సిక్స్ లైన్ రోడ్డు వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ గ్రామానికి చెందిన వందలాదిమంది గిరిజనులు మంగళవారం ఈ రోడ్డు పనులు చేస్తున్న హెచ్జి ఇన్ఫ్రా కంపెనీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు కంపెనీ గేటు ముందు బటాయించి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు ఈ రోడ్డు వలన గిరిజన గ్రామాల అనుసంధానం దెబ్బతిందని జీరకవలస నుండి జిమ్ము వలస పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు ఈ హైవే వలన రహదారి సౌకర్యం లేకుండా పోయిందని దీనివలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు రైతులు వద్ద తీసుకున్న భూములు నుంచి మట్టి తీసుకుని వెళ్ళిపోయి గొంతలు కప్పకపోవడంతో ప్రమాదకరంగా మారాయని తెలిపారు ముఖ్యంగా పెద్దశేలగా%శీ%కు వెళ్లే రహదారి పూర్తిగా మూసుకుపోయిందని అన్నారు అలాగే ఎనుబరు సమీపంలో చాలు చాలానా బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో వాహనాలు రాలేని పరిస్థితి నెలకొందని దీనివల్ల జిసిసి సరుకులు తీసుకువెళ్లే వ్యాన్ ఇతర వాహనాలు వెళ్ళలేని దీనిని తక్షణమే మూసివేసి పెద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు మా గిరిజన గ్రామాల అమాయకత్వం చూసుకుని కంపెనీ ప్రతినిధులు క్షేమంగా ఉన్న మా గ్రామాలను దూళి దుమ్ముతో నింపేశారని రావివలస మాజీ సర్పంచ్ ఆడారి జయరాం ఈర్సి పాస్టర్ ప్రసాద్ ఆరోపించారు గిరిజన ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలని కంపెనీ ప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు ఈ సమస్య పరిష్కరిస్తే గాని కంపెనీ ముక్కు ద్వారా నుంచి కదిలేదే లేదని బిస్మించి కూర్చున్నారు దీనిపై కంపెనీ సీనియర్ మేనేజర్ అంబల్ల రవికుమార్ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న సమస్యలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అలాగే గిరిజన గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు పాఠశాల మరమ్మతులకు సి ఎస్ ఆర్ నిధులు విడుదల చేశామని తెలిపారు ఏదైనాప్పటికీ 15 రోజుల్లో ఈ సమస్య పరిష్కరించుకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గిరిజనులు హెచ్చరించారు.

## ఎం.ఈ.ఓ లతో డిప్యూటీ కలెక్టర్ సమీక్ష...

**నరసన్నపేట జనవరి 28 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో అనుసరించవలసిన నియమాలు, నిబంధనలు, వాస్తవిక పరిస్థితులపై డిప్యూటీ కలెక్టర్ లావణ్య స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నరసన్నపేట నియోజకవర్గంలోని జలుమూరు, పోలాకి, నరసన్నపేట మండల విద్యాశాఖ



అధికారులు, మండలాల క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. 117 జీవో రద్దు ఫలితముగా మూడు, నాలుగు, ఐదు తరగతులను పూర్వ పాఠశాలలకు తరలించడంలో అనుసరించవలసిన నియమాలు, పాఠశాల పరిసర ప్రాంతాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య, సామాజిక స్థితి అనుగుణంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ జరగాలని, స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులకు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆమె స్వయంగా వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఈ మండలాల్లోని 8 పాఠశాలలను మంగళవారం పరిశీలించారు. నరసన్నపేట మండలంలోని రెండు పాఠశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు, శ్రీనివాస్ నాయక్, బమ్మిడి మాధవరావు, విద్యాశాఖ అధికారులు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటింటి కుళాయి పన్నులు వసూలు వేగవంతం చేయాలి

**కుళాయి లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**

**బొబ్బిలి, జనవరి 28: మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలో బకాయి పడ్డ ఇంటింటి కుళాయి లను మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి మంగళవారం పరిశీలించారు.ఈ మేరకు కమిషనర్ కుమ్మరి వీధి సచివాలయమును సందర్శించడం జరిగింది. ఈ సందర్భన లో భాగంగా ఇంటి పన్ను మరియు కొళాయి పన్ను లు నిమిత్తం కమిషనర్ ప్రతి అసెస్మెంట్ ను తనిఖీ చేయడం జరిగినది. ఇందులో భాగంగా సచివాలయం నోడల్ ఆఫీసర్ సింహాచలం, సచివాలయం ఇన్చార్జి తిరునాధ పాల్గొనడం జరిగినది.



# శంబర పోలమాంబను దర్శించుకున్న బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, జనవరి 28, మేజర్ న్యూస్:**
పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో శ్రీ శంబర పోలమాంబ మొదటి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం సిరిమనోత్సవం సందర్భంగా బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు కుటుంబ సమేతంగా హాజరై శంబర పొలమ్మ తల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండలం ఎంపీపీ శంబంగి లక్ష్మీ పాల్గొన్నారు.

### వ్యవసాయ అధికారుల సూచనలతో
# లాభసాటి వ్యవసాయం..
### - వ్యవసాయ అధికారి కె. సునీత



**నరసన్నపేట జనవరి 28 మేజర్ న్యూస్:**
నరసన్నపేట మండలం కామేశ్వరపేట, లుకలాం రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారిని కె. సునీత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వేరుశనగ మొక్కజొన్న పంటల యాజమాన్య పద్ధతులను రైతులకు వివరిస్తూ, మినుము పెసర పంటలో ఆశించే తెగుళ్లు నివారణ చర్యలను రైతులకు సూచించారు . రైతులందరూ వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ లాభసాటి వ్యవసాయాన్ని నిర్వహించుకోవాలని, ప్రభుత్వం అందించే రాయితీలను ఉపయోగించుకుని లాభదాయకముగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశాలలో రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### యువతి మత్తు పదార్థాల
# జోలికి పోవద్దు
### బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు




**రామభద్రపురం, జనవరి 28, మేజర్ న్యూస్:**
గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతి మత్తు పదార్థాల జోలికి పోవద్దని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె నారాయణ రావు సూచించారు మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో మంగళవారం సాయంత్రం సంకల్పం సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి వ్యసనాలకు బానిస కావడం వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని దీనిపై ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలన్నారు ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణాలో యువతీ పాలు పంచుకుదని సమాచారం ఉందని దీనిపై నిఘా ఏర్పాటు చేశామని గంజాయితో పట్టుబడితే కఠిన శిక్షలు విదిస్తామని హెచ్చరించారు అలాగే మహిళా పై లైంగిక దాడులు అత్యాచార యత్నా నికి పాల్పడితే ఫోక్సు చట్టం కింద కేసులు నమోదు చేస్తామన్నారు ప్రతి ఒక్కరు మహిళపై మర్యాద ఇవ్వాలని సూచించారు అలాగే సైబర్ నేరాలు కారణంగా చాలామంది డబ్బు పోగొట్టుకుని ఇబ్బందులు పడుతున్నారని వీటి పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు ముఖ్యంగా ఫేక్ కాల్స్ కు ఎవరు సమాధానం ఇవ్వద్దని బ్యాంకుల నుంచి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే స్పందించవద్దని అన్నారు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేశామని ఏ సమయంలోనైనా వారిని పట్టుకుని చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ అప్పారావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మన్యం జిల్లా ఇన్ చార్జ మంత్రి సమక్షంలో పాలకొండ 2వ వార్డు వై.కా.పా. కౌన్సిలర్ టిడిపిలో చేరిక

**పాలకొండ, జనవరి 28,మేజర్ న్యూస్**
మన్యం జిల్లా పాలకొండ 2వ వార్డు వై.కా.పా.కు చెందిన కౌన్సిలర్ ఆకుల రాజేశ్వరి రాష్ట్ర వ్యవసాయ శాఖ, పార్వతీపురం మన్యం జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో మంగళవారం చేరారు. కౌన్సిలర్ తో పాటు ప్రతినిధి ఆకుల కుమార్, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ గుమ్మడి సింహాద్రి, మాజీ కోటదుర్గ ఛైర్మన్ శాసపు సర్వరావు, పాలకొండ మండలం పొట్లి గ్రామ మాజీ సర్పంచ్ కర్నేన గణేష్, తదితరులు ఉన్నారు.



# దివ్యాంగులంతా శిభిరానికి హజరు కావాలి

**కోటబొమ్మాళి, జనవరి 28, మేజర్ న్యూస్:**
టెక్కలి తహసీల్దార్ కార్యాలయ అవరణలో బుధవారం జరగనున్న దివ్యాంగుల సహాయ ఉపకరణాల డివిజన్ స్థాయి గుర్తింపు శిభిరానికి దివ్యాంగులంతా హజరు కావాలని అ సంఘం జిల్లా ప్రతినిది రత్నాల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు దివ్యాంగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాధంలో గాయపడిన వ్యక్తి మృతి



**కోటబొమ్మాళి, జనవరి 28, మేజర్ న్యూస్:**
మండలం జాతీయ రహదారిలో పాడుగుపాడు సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాధంలో తీవ్రంగా గాయపడ్డ మండలం బోరుమజ్జిపాలేం గ్రామానికి చెందిన కరుకోల శ్రీనివాసరావు (55) సోమవారం రాత్రి శ్రీకాకుళం రిమ్స్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడుకి భార్య కుమారి, కుమారుడు ధర్మారావు, కుమార్తె రేణుకలు ఉన్నారు. కుమార్తె రేణుకాకు రెండేళ్లు క్రితం వివాహం కాగా భార్య. కుమారుడులు హైదరాబాద్లో కూలిపనులుకోసం వెళ్లగా, మృతుడు శ్రీనివాసరావు ఒక్కడే బోరుమజ్జిపాలేంలో నివాసముంటున్నాదని గ్రామస్థులు తెలిపారు.

# 300మంది భక్తులకు అన్నదానం



**కోటబొమ్మాళి, జనవరి 28, మేజర్ న్యూస్:**
స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో మంగళవారం అమ్మవారిని దర్శించుకున్న 300 భక్తులకు ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొత్తమ్మతల్లి సన్నిదిలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా భోజన సమయంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు. అలాగే అలయ అభివృద్దికి భక్తులు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# నెహ్రూ యవ కేంద్రంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమం

**శ్రీకాకుళం , జనవరి 28, మేజర్ న్యూస్:**
భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు క్రీడలు అంతృత్వ శాఖ మై భారత్ నెహ్రూ యువ కేంద్ర శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సెమినార్ హోల్ చిలకపాలెం యందు (కర్నూలు నుండి శ్రీకాకుళం వచ్చిన యువతియువకులు) లిఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమాన్నిలి ప్రారంభించడం అయినది జిల్లా ఉపాధి కల్పన అధికారి కె సుధ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని యువత మరియు స్థానిక




నివాసితుల మధ్య అర్థవంతమైన బంధాలు మరియు స్నేహాలను సృష్టించడానికి ప్రయత్నిస్తుందని, అదే సమయంలో ఆతిథ్య జిల్లా సంప్రదాయాలు మరియు సాంస్కృతిక వారసత్వాన్ని అర్థం చేసుకోవడానికి మరియు అభినందించడానికి అవకాశాలను అందిస్తుందని వైవిధ్యమైన, బహు భాషా మరియు బహుళ - సాంస్కృతికమైన, ఇంకా భాగస్వామ్య సంప్రదాయాలు, సంస్కృతి మరియు విలువల యొక్క పురాతన బంధాలతో ముడిపడి ఉన్న దేశం లేదు. విభిన్న ప్రాంతాల ప్రజలు మరియు జీవన విధానాల మధ్య మెరుగైన మరియు నిరంతర పరస్పర పరస్పర చర్య ద్వారా ఇటువంటి బంధాలు బలోపేతం కావాలి, తద్వారా భారతదేశం వంటి సాంస్కృతికంగా ప్రత్యేక దేశంలో వివిధ జిల్లాల ప్రజల మధ్య పరస్పరతను ప్రోత్సహిస్తుంది మరియు సుసంపన్నమైన విలువ వ్యవస్థను సురక్షిస్తుందన్నారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఉద్దేశించి వివరిస్తూ జిల్లా స్థాయి జత చేయడం జిల్లా స్థాయి జతలతో సంబంధం లేకుండా ఉంటుంది. సంస్కృతి, టూరిజం, భాష, విద్య, వాణిజ్యం మొదలైన రంగాలలో పరస్పర మార్పిడి ద్వారా ప్రజలను కనెక్ట్ చేసే వార్షిక కార్యక్రమాలలో వివిధ రాష్ట్రాలు మరియు జిల్లాలను అనుసంధానించడానికి ఈ కార్యాచరణ చాలా ఉపయోగకరంగా ఉంటుందని మరియు పౌరులు భారతదేశం ఒక్కటే అని గ్రహించేటప్పుడు చాలా పెద్ద సంఖ్యలో రాష్ట్రాలు/%ఖు%ల సాంస్కృతిక వైవిధ్యాన్ని అనుభవించగలరు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యాలు మన దేశం యొక్క భిన్నత్వంలో ఏకత్వాన్ని జరుపుకోవడం మరియు మన దేశ ప్రజల మధ్య సాంప్రదాయకంగా ఉన్న భావోద్వేగ బంధాలను కొనసాగించడం మరియు బలోపేతం చేయడమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అధినేత దుర్గాప్రసాద్ రాజు, సెట్రశ్రీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి ఇ ఒ, బి వి ప్రసాద్ రావు డా.జి టి చంద్రశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నెహ్రూ యువ కేంద్ర గణాంకధికారి కార్యక్రమ సహాయకులు డి శ్రీనివాసరావు, కె మధుకర్, కర్నూలు జిల్లాకి చెందిన యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాది పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ..

**నరసన్నపేట జనవరి 28 మేజర్ న్యూస్ :**
మండలంలోని దేవాది ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు. ఎఫ్ ఎ త్రీ పరీక్షల జరుగుతున్న తీరును పరిశీలించిన ఎంఈఓ విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందించారు. రుచిగా శుచిగా మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## త్రాగు నీటిపై దృష్టి సారించండి :ఎమ్మెల్యే జయకృష్ణ

**సీతంపేట, జనవరి 28మేజర్ న్యూస్**
వేసవి దృశ్యా ఏజెన్సీ లో మంచి నీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ గ్రామీణ నీటి సరఫరా అధికారి ఆర్ సత్యనారాయణ కు ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపిడీ ఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు తో సమీక్ష సమావేశం జరిపారు.నిధులు కోసం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి దృష్టిలో ఉంచు తానని ఎక్కడ నీటి కొరత రాకూడదని, ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఎమ్మెల్యే జయకృష్ణ సత్యనారాయణ కు ఆదేశించారు. 231టి అంగన్వాడీ సెంటర్స్ ఉన్నాయని దీంట్లో 122మెయిన్ సెంటర్స్ అని సీడిపి ఓ రంగ లక్ష్మి ఎమ్మెల్యే కు వివరించారు. భవనాలు లేని చోట స్థలం ఉంటే కొత్త భవనాలు కు నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే జయ కృష్ణ వివరించారు. పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమం, వెలుగు, ఎన్ ఆర్ జి ఎస్, తదితర శాఖలు వారీగా సమీక్ష జరిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిడీ ఓ గీతాంజలి ఏ ఓ ఎన్ మాస, ఏ ఈ లు నాగభూషణ్,కిరణ్ కుమార్, మండల స్థాయి అధికారులు శ్రీదేవి ప్రియ, జయశ్రీ, కమల కుమారి, ఎపి ఓ సాగర్, టీడీపీ మండల అధ్యక్షులు కె ముఖలింగం, ఐటీడీఏ టీడీపీ కో ఆర్డినేటర్ ఇమరిక పవన్, టీడీపీ నాయకులు ప్రసాద్, నాగేశ్వరరావు, చెంద్రశేఖర్, అజయ్, చెంద్రరావు, సోను, సుందరావు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు.



### నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని
# ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి
### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన



**బొబ్బిలి, జనవరి 28: మేజర్ న్యూస్:**
బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) విన్నవించుకున్నారు. ఈ మేరకు అమరావతి లో ముఖ్యమంత్రి ని కలిసి నియోజకవర్గ సమస్యల గురించి బేబినాయన కోరారు.అలాగే, తెర్లాం మండలం లిలోచర్లలి గ్రామం మరియు బొబ్బిలి మండలం లిశివడవలసలి గ్రామంలో తోటపల్లి కాలువపై లిలిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్లి ను మంజూరు చేయవలసినదిగా కోరుతూ, గత ఏడాది వర్షాకాలం ఆఖరు సమయంలో సరైన వర్షాలు లేక సుమారు 4-5 గ్రామాల పంటలు దెబ్బతిన్నాయని, ఈ లిలిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్లి యొక్క అవసరాన్ని గురించి వివరించి త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.బాడంగి మండలం లిగొల్లాది గ్రామంలో వేగావతి నదిపై వంతెన నిర్మాణంలి చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా లి"రా..కదలిరా"లి సభలో మరియు గౌరవ టీడీపీ జాతీయ కార్యదర్శి శ్రీ నారా లోకేష్ లి"శంఖారావం"లి సభలో మాట ఇచ్చినట్లు గుర్తుచేస్తూ, వీలైనంత త్వరగా వంతెనను మంజూరు చేయవలసినదిగా కోరుతూ వినతిపత్రాలను సమర్పించారు.చివరగా ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన తీసిన వైల్డ్ లైఫ్ ఫోటోలతో చేసిన క్యాలెండరును ముఖ్యమంత్రి కి అందజేశారు.

# రబీ పంటలో యాజమాన్య పద్దతుల పై అవగాహన



**లక్కవరపుకోట, జనవరి 28, మేజర్ న్యూస్:**
మండలములోని గోలజామ్ ఎల్ కె ఎస్ పురం లో మంగళ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం లో మండల వ్యవసాయ స్వాతి కుమారి ఆధ్వర్యములో నిర్వహించారు ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించారు అందులో భాగంగా మినుములు పెసలు లో యాజమాన్య పద్ధతులు గురించి రైతులకి వివరించటం జరిగింది. రబీ లో వేసిన అన్ని వ్యవసాయ మరియు ఉద్యానవన పంటలకు క్రాప్ బుకింగ్ అందరు చేసుకోవాలి అని ఫార్మర్ ఈ కె వై సి కూడా రైతులు చేసుకోవాలిఅని ఏ ఓ సూచించారు రైతులు తమ దగ్గర ఉన్నా ధాన్యం ను రైతుసేవ కేంద్రాలు ద్వారా కొనుగోలు చేసుకోవటానికి మీ రైతు సేవ కేంద్రాలు లో ఉన్నా పీ ఎస్ ఏ సిబ్బంది ద్వారా మిల్లులకు ఇవ్వాలి అని రైతులు కు తెలియ్యచేయటం జరిగింది.

# రెండు దశాబ్దాల సమస్య పరిష్కరించండి
### - ఎమ్మెల్యేకు ముస్లిం పెద్దల వినతి



**నరసన్నపేట జనవరి 28 మేజర్ న్యూస్:**
తమ సమస్యలు పరిష్కరించాలని ముస్లిం పెద్దలు నాయకులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని కోరారు. ఈ మేరకు నరసన్నపేట నియోజకవర్గంలో ఉండే ముస్లింలు, జామియా మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, టిడిపి మైనారిటీ జిల్లా నాయకులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ముస్లింల సమస్యను వివరించారు. రెండు దశాబ్దాలు నుండి శ్మశాన వాటిక స్థలము మంజూరు కొరకు జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవిస్తున్నా ఇంతవరకు స్థలము మంజూరు చేయలేదన్నారు. ఇప్పుడైనా స్పందించి శ్మశాన వాటిక కోసం స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. జిల్లాలో టిడిపి ముస్లిం మైనారిటీలకు నామినేటెడ్ పోస్టుల్లో ముస్లింలను ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ కృష్ణం నాయుడు, జిల్లా అమీర్ షేక్ అబ్దుల్ సలీం, నరసన్నపేట నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు షేక్ మదీనా, శ్రీకాకుళం నగర టిడిపి మైనారిటీ అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు జిల్లా కమిటీ పూర్వపు సభ్యులు బహదూర్ బాషా, రఫీ, ఆసిఫ్, ఇక్బాల్, షాజహాన్, బరి భాయ్, జామియా మసీదు కమిటీ సభ్యులు, టిడిపి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంశధార ప్రాజెక్టు ఆధునీకరణకు నిధులు కేటాయించాలి
### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు

**కోటబొమ్మాళి, జనవరి 28, మేజర్ న్యూస్:**
వంశధార ప్రాజెక్టు ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1500 కోట్లు నిధులు వెంటనే కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, కోటబొమ్మాళి సిపిఎం నాయకులు హనుమంతు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ వంశధార ప్రాజక్ట్ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో గుండెకాయ వంటిదని, వంశధార ప్రాజెక్టు నిర్మించి 50 సంవత్సరాలు కావడంతో ప్రాజెక్టు శిధిలావస్థకు చేరుకుందని, శిథిలం అయితే జిల్లాలో వ్యవసాయ రంగం మొత్తం కుప్పకూలిపోతుందనివారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజక్ట్ ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించడం లేదో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు .అచ్చం నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వంశధార బ్యారేజి ఆధునికరణ కోసం కేంద్ర పౌరు విమానయ శాఖ మంత్రి కింజరాపు .రామ్మోహన్ నాయుడు ఎందుకు నిధులు తేవడం లేదు అని వారు ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే ప్రజల ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కాదని, నదీ జలాలను వినియోగించు కోవడం ద్వారా మాత్రమే అభివృద్ధి అవుతుందని వారు అన్నారు. వంశధార ప్రాజెక్టు ఆధునీకరణ కోసం దశల వారి పోరాటాలు చేస్తామని వారన్నారు. కోటబొమ్మాళి మండలం కొండపేట ఎత్తిపోతల పథకాన్ని వెంటనే మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేశారు.

